పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 180 మంగళవారం 14-4-2026 పేజీలు 12 వెల 5/-

# జీడీపీకి సగం సీట్లు

## మిగిలిన సగం సీట్లను ప్రోరేటాలో అన్ని రాష్ట్రాలకు కేటాయించాలి




- 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదనతో ఉత్తరాది, దక్షిణాది మధ్య భారీ అంతరం
- పంజాబ్ వంటి రాష్ట్రాలకూ అన్యాయం
- బిల్లును ఎలా ఆమోదిస్తారో చూస్తాం
- మహిళా బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు
- డీలిమిటేషన్‌ను కలపడం రాజకీయ కుట్ర
- 2026 జనాభా నిబంధనను తొలగించాలి
- అఖిలపక్షంతో చర్చించాలి : సీఎం రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 13**

డీలిమిటేషన్‌లో భాగంగా మోదీ సర్కారు పెంచాలనుకుంటున్న ఎంపీ సీట్ల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి సరికొత్త ప్రతిపాదన చేశారు. రాష్ట్రాల వారీగా 50 శాతం చొప్పున పెరిగే మొత్తం 272 ఎంపీ సీట్లలో సగం సీట్లను జీఎ?సడీపీలో మెరిట్ సాధించిన రాష్ట్రాలకు కేటాయించాలన్నారు. మిగిలిన సగం సీట్ల మేరకు ప్రోరేటా ప్రకారం అన్ని రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ మేరకు తాను హైబ్రిడ్ ప్రతిపాదనను కేంద్రం ముందు ఉంచుతున్నట్లు చెప్పారు. ఇలా చేస్తే దేశానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న రాష్ట్రాలను గౌరవించినట్లు అవుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదన్నారు. అయితే ఈ నెల 16 నుంచి జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెడుతున్న మహిళా బిల్లులో నియోజకవర్గాల పునర్విభజననూ కలపడం రాజకీయ కుట్ర అని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ చట్టంలో '2026 జనాభా లెక్కల ప్రకారం' అనే నిబంధనను తొలగిస్తే.. ఉన్న సీట్ల ప్రకారం తక్షణమే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమల్లోకి వస్తుందన్నారు. 2029లో లోక్‌సభ ఎన్నికలతోపాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను అమలు చేయవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల ప్రాతిపదికన మహిళా రిజర్వేన్ సవరణ బిల్లును తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతిస్తుందని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగానే మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును, డీలిమిటేషన్‌ను ఒకటిగా చూపిస్తోందని, మహిళా బిల్లుకు ప్రతిపక్షాలు సహకరించడంలేదంటూ ప్రచారం చేస్తోందని తెలిపారు.

### మహిళలకు ఓటుహక్కు కల్పించింది కాంగ్రెస్సే

దేశంలో పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని సీఎం రేవంత్ అన్నారు. అప్పటికి ప్రపంచంలోని చాలాదేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదని చెప్పారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్‌సభ స్పీకర్‌గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా ఎన్నో రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. మహిళలైన ఇందిర, సోనియాల నాయకత్వంలో పనిచేసిన పార్టీ అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించిందీ.. కాంగ్రెస్సేనన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా సోనియాగాంధీ నాయకత్వంలో పార్లమెంటులో 2013లో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. అయితే ఆ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందినా.. బీజేపీ సహకరించకపోవడంతో లోక్‌సభలో ఆమోదం పొందలేదని తెలిపారు. దానిని పదేళ్లపాటు పట్టించుకోని మోదీ.. 2023లో తెరపైకి తెచ్చారని, అయినా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతిచ్చిందని గుర్తు చేశారు. అయితే 2026 జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని ఆ చట్టంలో పేర్కొన్నారని తెలిపారు. జనాభా లెక్కలతో సంబంధం లేకుండా అప్పుడే చట్టాన్ని చేసి ఉంటే.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 181 మంది మహిళలు ఎన్నికై ఉండేవారని పేర్కొన్నారు. 2023లో లోక్‌సభలో ఆమోదించినప్పుడే అమల్లోకి రాకుండా ఆపడంతో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా మహిళలు రిజర్వేషన్‌కు దూరమయ్యారని అన్నారు. బీజేపీ ఏర్పాటైన ఈ 46 ఏళ్లలో ఏ ఒక్క మహిళనైనా ఆ పార్టీకి అధ్యక్షురాలిగా నియమించిందా? అని ప్రశ్నించారు. మహిళలను చిన్నచూపు చూడడం, ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడడం బీజేపీ లక్షణమన్నారు.

### 50 శాతంతో పెరగనున్న అంతరం

డీలిమిటేషన్ అంశాన్ని ప్రధాని మోదీ.. రాజకీయ ప్రయోజనాల కోసం పావుగా వాడుకుంటున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. 50 శాతం చొప్పున లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదన అమలైతే ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ అంతరం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## కేసీఆర్‌కు మంత్రి సీతక్క

# లీగల్ నోటీసు

**బీఆర్ఎస్ సోషల్‌మీడియా ఖాతాల్లో నాపై దుష్ప్రచారం**

**ఆ పోస్టులను 48 గంటల్లోగా తొలగించి.. క్షమాపణ చెప్పాలి**

**లేదంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం: మంత్రి సీతక్క**





**హైదరాబాద్, ఏప్రిల్ 13**

అంగన్‌వాడీలకు సెల్ ఫోన్ల కొనుగోలు విషయమై బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో చేస్తున్న దుష్ప్రచారానికి బాధ్యుడిగా పేర్కొంటూ ఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు పంపించారు. 48 గంటల్లోగా సోషల్ మీడియా ఖాతాల్లోని సదరు పోస్టులను తొలగించి, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై ప్రజా భవన్‌లో సోమవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఫోన్ల కొనుగోలు విషయమై వ్యక్తిగతంగా ఎవరైనా ఆరోపణలు చేస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదని, కానీ అవాస్తవాలను పార్టీ అధికారిక ఖాతాల్లో ప్రచారం చేయడం వల్లే కేసీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. రూ.44కోట్ల టెండర్‌లో రూ.30కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం హాస్యాస్పదమని, తప్పును పది సార్లు చెబితే నిజం కాదని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేటీఆర్‌కు గట్టిగా సమాధానాలు ఇచ్చానన్న కక్షతోనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక్కో ఫోన్ ను రూ.11,650కే కొనుగోలు చేశామని, ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ధరకు టీజీటీఎస్ ద్వారా కొనుగోలు చేసినట్టు వివరించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ సోషల్ మీడియా ఖాతాల్లోని పోస్టులను తొలగించి, క్షమాపణ చెప్పకుంటే, తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా, స్మార్ట్‌ఫోన్ల కుంభకోణంపై తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా.. కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసు ఎలా పంపుతారని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్లు మన్నెక్రిశాంక్, సతీష్ రెడ్డి, దినేష్ చౌదరి ప్రశ్నించారు. స్మార్ట్‌ఫోన్ల కొనుగోలు కోసం రూ.54కోట్లతో టెండర్ పిలిచారని, 35,310స్మార్ట్ ఫోన్లకు రూ.24కోట్లే ఖర్చు చేశారని ఆరోపించారు. ఈ అంశంపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాగా, మంత్రి సీతక్కపై బురద జల్లితే సహించబోమని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కేంద్రం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకే అంగన్‌వాడీల కోసం ఫోన్లు కొనుగోలు చేస్తే, అవినీతి జరిగిందంటూ అభాండాలు మోపడం దురదృష్టకరమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ అన్నారు. అసెంబ్లీలో కేటీఆర్ ప్రశ్నలకు సీతక్క గట్టిగా సమాధానం ఇచ్చారన్న అక్కసుతో నిందలు వేస్తున్నారని అధికార ప్రతినిధి ఇందిరా శోభన్ విమర్శించారు. ఆదివాసీ బిడ్డపై అవినీతి మరకలు అంటించాలని చూస్తే ఊరుకోమని కొట్నక్ తిరుపతి అన్నారు.

# గనుల రంగంలో సంస్కరణల అమలు

**పారదర్శకంగా వేలం విధానం తీసుకొచ్చాం**

**క్రిటికల్ మినరల్ బ్లాక్స్ వేలంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 13**

గనుల రంగంలో అనేక సంస్కరణలను అమలు చేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2014లో బొగ్గు గనులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత నామినేషన్ పద్ధతికి ముగింపు పలికి, పూర్తిగా పారదర్శకమైన వేలం విధానాన్ని తీసుకువచ్చామని గుర్తు చేశారు. హైటెక్స్‌లో సోమవారం నిర్వహించిన క్రిటికల్ మినరల్ బ్లాక్స్ 7వ విడత వేలంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ గనుల రంగంలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలకు సమాన అవకాశాలు కల్పిస్తూ పోటీ వాతావరణాన్ని సృష్టించేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌కు డిమాండ్ పెరిగిందని, అందుకే పలు దేశాలతో భారత్ ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. 'క్రిటికల్ మినరల్ మిషన్' పేరుతో రూ.32వేల కోట్లు వెచ్చించి విదేశాల్లో ఉన్న క్రిటికల్ మినరల్స్‌ను భారత్‌కు తీసుకువస్తున్నామన్నారు. దేశంలో క్రిటికల్ మినరల్స్ వనరులు పరిమితంగానే ఉన్నా.. మోదీ ప్రభుత్వం గరిష్ఠంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అర్బన్ మైనింగ్‌పై దృష్టి సారించడంతోపాటు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉపకరణాల స్క్రాప్ నుంచి క్రిటికల్ మినరల్స్‌ను రీసైక్లింగ్ చేస్తున్నామన్నారు. అర్బన్ మైనింగ్ ద్వారా దేశానికి అవసరమైన క్రిటికల్ మినరల్స్‌లో 30–40 శాతం తిరిగి పొందే అవకాశముందన్నారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరిందని, వరుసగా రెండేళ్లుగా బిలియన్ టన్నుల ఉత్పత్తి చేరుకున్నామన్నారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ అంశాలపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఈ విషయాల్లో సీఎం రేవంత్ కూడా అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు దేశంలోని మహిళల గౌరవాన్ని పెంచే చారిత్రక నిర్ణయమని, దాన్ని రాజకీయంగా చూడకూడదని హితవు పలికారు. ఇక, డీలిమిటేషన్ కారణంగా దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనడం సరికాదన్నారు.

# మీతో న్యాయం కష్టమే.. నాకు నమ్మకం లేదు!

**ట్రయల్‌కోర్టు 3 నెలలు విచారించి, తప్పుడు కేసని తేల్చింది**

**సీబీఐ సవాల్ చేయగానే మీరు ఆ తీర్పును పక్కనపెట్టారు**

**మీ వల్ల న్యాయం జరుగుతుందన్న ఆశ లేదు.. విచారణ నుంచి తప్పుకోండి**

**ఢిల్లీ మద్యం కేసులో జస్టిస్ స్వర్ణకాంతశర్మ ఎదుట ఆప్ అధినేత కేజ్రీవాల్ వాదనలు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13:**

'మద్యం పాలసీ కేసుపై మీరు విచారణ జరిపితే నాకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదు' అని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మకు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తెలియజేశారు. గతంలో ఇదే కేసులో విచారణ సందర్భంగా.. తనను దాదాపుగా నేరస్థుడిగా జస్టిస్ స్వర్ణకాంత ప్రకటించిన విషయాన్ని కేజ్రీవాల్ గుర్తు చేశారు. కేవలం మూడుసార్లు జరిగిన విచారణలతోనే ఈ కేసులో తనతోపాటు ఉన్న నిందితులందరినీ మహా అవినీతి పరులుగా ఆమె అభివర్ణించిన సంగతిని ప్రస్తావించారు. ఈ కేసు విచారణ నుంచి జస్టిస్ స్వర్ణకాంత తప్పుకోవాలని (రెక్యూజల్) తాను దాఖలు చేసిన పిటిషన్ మీద కేజ్రీవాల్ సోమవారం స్వయంగా వాదనలు వినిపించారు. 'రెక్యూజల్ చట్టం ప్రకారం జడ్జి సరైన వ్యక్తా? కాదా? అన్నది కాదు.. జడ్జి పట్ల కక్షిదారులో ఉండే అపనమ్మకమే ప్రధానం. మీ ముందున్న కేసుల్లో.. ఈ కేసు, బీజేపీ ప్రత్యర్థి అయిన మరో వ్యక్తి మీద ఉన్న కేసు మాత్రమే చాలా వేగంగా ముందుకు కదులుతున్నాయి. మిగిలిన వాటిలో ఆ వేగం లేదు. అదీగాక, ఈ రెండు కేసుల్లో దర్యాప్తు సంస్థల వాదనలతో మీరు దాదాపుగా ఏకీభవిస్తున్నారు. మద్యం విధానం కేసులో 3నెలలపాటు రోజువారీగా విచారణ జరిపి నాతోపాటు నిందితులందర్నీ నిర్దోషులుగా ప్రకటించిన ట్రయల్ కోర్టు తీర్పును సీబీఐ హైకోర్టులో సవాల్ చేయగానే.. విచారణ ప్రారంభమైన తొలిరోజునే (మార్చి 9న) మీరు దాదాపుగా కొట్టివేశారు. ఈ సందర్భంగా.. మీరు చేసిన వ్యాఖ్యలు సహజ న్యాయ సూత్రాలకు పూర్తి విరుద్ధమైనవి' అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. తనతోపాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న పలువురి బెయిల్ పిటిషన్లపై గతంలో విచారణ సందర్భంగా.. తమను అవినీతిపరులుగా పేర్కొంటూ జస్టిస్ స్వర్ణకాంత వ్యక్తం చేసిన అభిప్రాయాలను కేజ్రీవాల్ గుర్తు చేశారు. కాగా, ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగమైన ఏబీవీపీ గతంలో ఏర్పాటు చేసిన నాలుగు సమావేశాలకు జస్టిస్ స్వర్ణ కాంత శర్మ హాజరైన విషయాన్ని ప్రస్తావించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలను బహిరంగంగా వ్యతిరేకించే తనకు.. ఆ సంస్థల భావజాలంతో ప్రభావితమైన న్యాయమూర్తి నుంచి న్యాయం లభించదన్న సంశయం నెలకొందని చెప్పారు. కాగా, కేజ్రీవాల్ వాదనలను తప్పుబడుతూ సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జడ్జీలు పక్షపాతంగా ఉన్నారని, విచారణ నుంచి తప్పుకోవాలని కేసులు వేసుకుంటూ వెళ్తే.. ఏ జడ్జి అయినా కేసుల విచారణ చేపట్టగలరా? అని ప్రశ్నించారు.

# రేపటి నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

**మూడు విడతల్లో డిగ్రీ సీట్ల భర్తీ**

**జూలై 1 నుంచి తరగతులు**

**రాష్ట్రవ్యాప్తంగా 969 కాలేజీల్లో 4.4 లక్షల సీట్లు**




**హైదరాబాద్, ఏప్రిల్ 13**

రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ మొదలైంది. ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) షెడ్యూల్ వెలువడింది. సోమవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి అధ్యక్షుడు, దోస్త్ కన్వీనర్ ఆచార్య బాలకిష్టారెడ్డి, మండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, ఎస్‌కే.మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. దరఖాస్తుల స్వీకరణ మూడు విడతల్లో జరగనుంది.

# టీఎంసీకి 226 సీట్లు ఖాయం: మమత

**సూరీ, ఏప్రిల్ 13:**



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకుగాను తన పార్టీ 226 సీట్లలో విజయం సాధిస్తుందని టీఎంసీ నాయకురాలు, సీఎం మమతా బెనర్జీ అన్నారు. ఢిల్లీ నుంచి తరలించిన బలగాలను ఉపయోగించి బీజేపీ గెలువజాలదని స్పష్టంచేశారు. తనను ఢీకొనేందుకు కేంద్రప్రభుత్వం, 19 ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాలు ఏకమయ్యాయని చెప్పారు. అయినప్పటికీ సామాన్య ప్రజల కోసం ఒంటిచేత్తో పోరాడుతున్నానని తెలిపారు. సోమవారం బీర్‌భూమ్ జిల్లా సూరీలో జరిగిన ఎన్నికల సభలో ఆమె ప్రసంగించారు. బీజేపీ డబ్బు పంపిణీ చేస్తోందని.. అధికారులను, పోలీసులను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేస్తోందని ధ్వజమెత్తారు. డబ్బు, డ్రగ్స్, ఆయుధాలు, ఓటర్లను బెంగాల్లోకి అక్రమ రవాణా చేస్తున్నారని.. ముఖ్యంగా బిహార్ నుంచి రైళ్లు, బస్సుల్లో జనాలను దించుతున్నారని ఆరోపించారు. బీజేపీ గెలిస్తే బెంగాల్లో యువతకు ఉపాధి కల్పిస్తామన్న మోదీ హామీపై మండిపడ్డారు. తాను ప్రధానిని అయితే ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తానని గతంలో ఆయన చేసిన వాగ్దానం ఏమైందని నిలదీశారు. బెంగాల్లో ఈ నెల 23, 29 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ జరుగనున్న సంగతి తెలిసిందే.

# ఏ పార్టీతోనూ పొత్తులుండవు

**రాష్ట్రంలో ఒంటరిగానే అధికారంలోకి వస్తాం**

**రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే**

**50 ఏళ్లకు పైగా దేశాన్ని ఏలిన కాంగ్రెస్..**

**మహిళా బిల్లును ఎందుకు అమలు చేయలేదు?**

**ఖానాపూర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**ఖానాపూర్, ఏప్రిల్ 13**

తెలంగాణలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు చెప్పారు. భవిష్యత్తులో బీజేపీకి ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవన్నారు. తాము సొంతంగానే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా అంకం మౌనిక బాధ్యతల స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాంచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 ఏళ్ల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 400 మంది ఎంపీల బలమున్న సమయంలో సైతం రాజీవ్ గాంధీ మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టలేకపోయారన్నారు.

బిల్లును ప్రవేశపెట్టకపోగా ఒక వర్గం మహిళల కోసం చట్టాన్నే మార్చారని ఆరోపించారు. అదే వర్గం మహిళలకు అండగా నిలిచేందుకు ప్రధాని మోదీ ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశారని గుర్తు చేశారు. తలసరి ఆదాయాన్ని బట్టి సీట్లు కేటాయించాలని రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలు అర్థం లేనివన్నారు. రేవంత్‌రెడ్డిది నియంతృత్వ ధోరణి అని, పేదవాడు పేదవాడిగానే ఉండేలా ఆలోచన చేస్తున్నారని ధ్వజమెత్తారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అన్నది బీజేపీ విధానమని.. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో అది నిరూపితమైందని చెప్పారు. వైస్ చైర్మన్ పదవిని ఎవరికి ఇచ్చామో చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ వేర్వేరు కాదన్న విషయం మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి నిరూపితమైందని రాంచందర్‌రావు అన్నారు. రాష్ట్రంలో కొత్త పార్టీలను ప్రజలు ఆదరించే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో కాంగట?ప్రకు ప్రత్యామ్నాయం బీజేపీనే అని.. రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.



# ముఖ్యమంత్రితో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమావేశం వాయిదా

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య



**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 13** ముఖ్యమంత్రితో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమావేశం వాయిదా పడిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య ప్రెస్ నోట్ విడుదల చేశారు.జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల, జీవన్ రెడ్డి అనుచరుల సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నియోజకవర్గ ల పునర్విభజన గురించి జరగాల్సి ఉంది.. ఇందుకోసం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు , జీవన్ రెడ్డి అనుచరులు మరియు కార్యకర్తలు హైదరాబాద్ వెళ్లాల్సి ఉంది . కాని సమావేశం తాత్కాలికంగా వాయిదా పడింది.. అందుకు గల కారణం ..రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అనే ఇదే అంశంపై ముఖ్యమంత్రి కి పాత్రికేయులతో సమావేశం ఉండటమే.. కానీ కొన్ని సామాజిక మద్యమాలలో వస్తున్న వార్తలలో ఎలాంటి లాంటి వాస్తవాలు లేవు ఈ విషయాన్ని కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు గమనించగలరు.. తదుపరి సమావేశం ఎప్పుడు ఉంటుందో త్వరలోనే తెలియజేస్తాము అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య ప్రెస్ నోట్ విడుదల చేశారు..

# నేను ఇంకో ముసలోడిని చూసుకుంటా అంటున్న జీవన్

**మన భవిష్యత్తు అనేది మన పని తీరుపై ఆధారపడి ఉంటుంది.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

**రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదు గౌరవమే శాశ్వతం..**

**ఈనెల 20న జరిగే సభ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర బిందువు అవుతుంది..**

**జగిత్యాల మీడియా టుడే- ఏప్రిల్ 13**

ఈనెల 20వ తేదీన జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు అందుకొరకు పెద్ద మొత్తంలో కార్యకర్తలను సభాస్థలికి తరలించేందుకు, సభ విజయవంతం అయ్యేందుకు కార్యకర్తల ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను ఆప్యాయంగా అలింగణం చేసుకున్నారు.ఆయన నన్ను గౌరవంగా ఆహ్వానించారు.ఎవరైనా ప్రతిపక్ష పార్టీ నుండి అధికార పక్షం వైపు వెళ్తారు..కానీ నేను అధికార పార్టీ నుండి ప్రతిపక్ష పార్టీ లోకి వెళు _న్నా..ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన పోరాడడానికి ప్రజా గుంతక గ వెళు తున్న...ప్రజా జీవితంలో పదవులు శాశ్వతం కాదు.. గౌరవమే శాశ్వతం..ఏదో తిందామంటూ కాదు అని పరోక్షంగా ఎమ్మెల్యే పై సెటర్లు..మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై పోరాడుతా...ఈనెల 20వ తేదీన జరగనున్న సమావేశం యావత్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మార్పులకు కేంద్ర బిందువు అవుతుంది..కార్యకర్తలు అభిమానులు ప్రజలను సమావేశానికి తరలించాలి..అంచనాలకు అందని విధంగా సమావేశం విజయవంతం



చేయాలి..ఇది ముగింపు కాదు ప్రారంభం మాత్రమే ఇకపై ఇలాంటి సమావేశాలు చాలా జరుగుతాయి..

**కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలి రావాలి..**

**వాహన సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. అని అన్నారు..**

**నేను ఇంకో ముసలోడిని చూసుకుంటా అంటూ జీవన్ హాస్యోక్తులు..**

నాలుగు దశాబ్దాలుగా పార్టీ కి సేవలు చేసిన అలాంటి పార్టీని వదులుకోవాలని ఎవరు అనుకోరు.నేను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతా..ముసలి దానివైనవ్.. వయసు దాన్ని పక్కన పెట్టుకుంటా.. అని అంటే చెప్పు, చీపిరి అందుకుంటా.నేను ముసలి దాన్ని అయినా నేను మనిషిని కాదా..ఎన్ని సంవత్సరాలు కష్టపడి ఇంటిని నిలబెడితే నువ్వు ముసలిదానివి అయినవు.. అని వయసు దాని పక్కన పెట్టుకుంటె.నేను ఇంకో ముసలోడిని చూసుకుంటా అంటూ హస్యాన్ని పండించిన జీవన్.

# రోడ్డు భద్రతపై గ్రామసభల ద్వారా ప్రజల్లో చైతన్యం

### - ప్రమాదాల నివారణే లక్ష్యం: కలెక్టర్ అంకిత్ - సమన్వయంతోనే ప్రమాద రహిత జిల్లా సాధ్యం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్13(మీడియా టుడే):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. సోమవారం చుంచుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మార్చి 6 నుండి ప్రారంభమైన 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి వారం వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు, డీ-అడిక్షన్,కౌన్సిలింగ్ సేవలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వాములుగా చేసుకుంటూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయిలో చైతన్యం తీసుకువచ్చి ప్రమాదాలను తగ్గించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించడం, రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ప్రమాద ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రమాదాల సమయంలో అంబులెన్స్ సేవలు సమయానికి అందుబాటులో ఉన్నాయా, ఆసుపత్రులకు కనెక్టివిటీ ఎలా ఉందనే అంశాలను కూడా సమీక్షిస్తున్నామని చెప్పారు.

**రోడ్డు భద్రత అన్ని శాఖల సమిష్టి బాధ్యత - కలెక్టర్.**

పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా వారు తమ కుటుంబ సభ్యులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజేసేలా చేయాలని సూచించారు. ఇది ఒక శాఖకు మాత్రమే సంబంధించిన విషయం కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రమాద రహిత జిల్లాను సాధించగలమని తెలిపారు."నో హెల్మెట్ -- నో ఎంట్రీ" వంటి వినూత్న చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, అలాంటి విధానాలను జిల్లాలో కూడా అమలు చేయాలని సూచించారు. అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.అన్ని శాఖలు కలిసి రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ, అనంతరం గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ భూక్య శాంతి శ్రీ, తహసీల్దార్ నాగరాజు, పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, రవాణా, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "అరైవ్ - అ లైవ్" కార్యక్రమాల గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్13(మీడియా టుడే):** రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న "అరైవ్ అ లైవ్" కార్యక్రమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని తెలిపారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలే ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొంటూ, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు."అరైవ్ -- అ లైవ్" కార్యక్రమాల ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం, ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించడం లక్ష్యమని వివరించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, అధిక వేగంతో వాహనాలు నడపకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా ఉండడం వంటి భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. యువత ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా ఈ




కార్యక్రమాల భాగంగా గ్రామసభలు, అవగాహన ర్యాలీలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు, డ్రైవర్లకు శిక్షణ శిబిరాలు, ప్రజలకు అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సిబ్బంది,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపి రేణుకా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్13(మీడియా టుడే):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్రమంలో పాల్గొనటానికి జిల్లాకు విచ్చేసిన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం పాల్వంచ నవభారత్ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా



కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ పుష్పగుచ్ఛం అందజేసి ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై స్వల్పంగా చర్చించారు.

# రోడ్డు భద్రత - మనందరి బాధ్యత

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 13:**




తెలంగాణ పోలీస్ ప్రారంభించిన చూతీతీఅజహూశ్రీఅజవ కార్యక్రమం ఒక ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ప్రజల్లో ఈ రోడ్డు ప్రమాదాల పట్ల చైతన్యవ ంతులై పరిపక్వఆలోచనల దిశగా అడుగులు పడాలి అని తెలంగాణ డిజీపీ బి.శివధర్ రెడ్డి అన్నారు.మర్చిపోకండి... రోడ్డు ప్రమా దాలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయి. రోడ్డు భద్రత - మనందరి బాధ్యత!!హెల్మెట్ తప్పనిసరిగా ధరించండిసీట్ బెల్ట్ పెట్టుకోండిమద్యం సేవించి వాహనం నడపవద్దుమొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవ్ చేయండి.స్పీడ్ లిమిట్‌ను పాటించండిట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించండి.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి వార్షిక పరీక్షలు

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 13)**



గత కొన్ని రోజులుగా ఉత్కంఠగా సాగిన పదవ తరగతి వార్షిక పరీక్షలు నేటితో విజయవంతంగా ముగిశాయి. చివరి పరీక్ష రాసి బయటకు వచ్చిన విద్యార్థుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. అటు మండల విద్యాశాఖ అధికారి పానుబోతు చత్రు నాయక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ప్రకటించారు. ఇక విద్యార్థులంతా తమ వేసవి సెలవులను ప్లాన్ చేసుకునే పనిలో పడ్డారు, సెల్ఫీ ఫోటోలతో, అంబరాల సంబరాలు చేసుకున్నారు.

# గిరిజన దర్బార్ అర్జీల పరిష్కారమే లక్ష్యం

### ప్రతి అర్జీకి న్యాయం చేస్తాం - ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్



**భద్రాచలం,ఏప్రిల్ 08(మీడియా టుడే):** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి గిరిజన కుటుంబానికి అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనులతో అందుబాటులో లేకపోవడంతో డేవిడ్ రాజ్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతున్నామని తెలిపారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, భూ పట్టాలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి కోసం రుణాలు, వ్యవసాయానికి విద్యుత్ మోటార్లు, గ్రామాల్లో విద్యుత్ సదుపాయం, సోలార్ కనెక్షన్లు, బోర్లు, పింఛన్లు, వృత్తి శిక్షణలు, వైద్య సహాయం వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు.అన్ని అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులకు ప్రయోజనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఏడిఎం హెచ్ ఓ సైదులు, ఏవో రాంబాబు, ఏపీవో వేణు, ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల సన్నాహక సమావేశం

### అందరినీ కలుపుకుని వేడుకలను విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 13 (మీడియా టుడే):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మిర్యాలగూడ లో ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఏడాది నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా? నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,? నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొంటారని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రతి ఒక్కరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కేవలం ఒక్క వర్గానికి పరిమితం కావని, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులే నేడు మనకు మార్గదర్శకాలని కొనియాడారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు కలిసికట్టుగా ఉండి ఈ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా, విజయవంతం చేయాలని కోరారు. సాధారణంగా ఉత్సవాల నిర్వహణలో ఎమ్మెల్యే స్వయంగా పిలిచి, ప్రజా సంఘాల అభిప్రాయాలను సేకరించడంపై నాయకులు సంతోషం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే చొరవను అభినందిస్తూ, వేడుకల విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.? ఈ సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 13 :**
పటాన్ చెరువు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యువజన వికాస్ సమితి కోశాధికారి షణ్ముఖ మాట్లాడుతూ రాత్రి సమయంలో కుల్చివేతలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ దారులనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూల్చివేతల్లో పాల్గొన్న ఎంతటి వారైనా సరే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరల ఇటువంటి చర్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ శ్రావణ్, డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు ఆధ్యాత్మితక కేంద్రాలు

**నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం**

**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 13 :**
ఆలయాలు మనసుకు శాంతి, ఆత్మకు ఆహ్లాదం, జీవనానికి దారి చూపే ప్రదేశాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని నవ్య రోడ్డులో శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీమన్నారాయణ ఆలయ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం వేద పండితుల సమక్షంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నూతన దేవాలయం నిర్మాణానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, బాలరాజు, రాములు, దాసు, రుశ్వంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గల శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ఆలయ ద్వితీయ వార్షికోత్సవంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన దళిత క్రైస్తవ నాయకులు



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 13**
దళిత క్రైస్తవులపై జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ మతం మారితే కులం మారుతుందా సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పును వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రెస్ మీట్ ద్వారా తెలియపరచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని హైదరాబాదులోని ప్రెస్ క్లబ్ సోమాజిగూడలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ని మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ ని మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే ఇచ్చి దళిత క్రైస్తవుల పక్షముగా ఎస్సీ స్టేటస్ కొరకు ఉద్యమము చేస్తున్న సందర్భాన్ని బట్టి కృతజ్ఞతలు తెలపి భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమములో గుమ్మకొండ రాజు, పాస్టర్ జాన్ రామస్వామి, పాస్టర్.సుజన్, బ్ర.అరుణ్ కుమార్, బ్ర.ప్రవీణ్, బ్ర.అమర్నాథ్ పాల్గొన్నారు

# అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం

- చెరువుల్లోకి కాలుష్య జలాలు వదిలితే భరతం పడతాం
- ప్రజల ప్రాణాలు పోతుంటే మీకు పట్టింపు లేదా
- పిసిబి, నీటి పారుదల శాఖల అధికారులపై ఎమ్మెల్యే ఫైర్
- ప్రకృతిని విధ్వంసం చేస్తే ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదు
- తీరు మార్చుకోకపోతే మూసుకోవాల్సిందే.. కాలుష్య కారక పరిశ్రమలకు ఎమ్మెల్యే అల్టిమేటం..
- అయ్యమ్మ చెరువు పరిస్థితిపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం..



**జిన్నారం / పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 13 :**
ప్రజలకు ఉపాధి లభిస్తుందని పరిశ్రమల స్థాపనకు స్వాగతం పలికితే.. నేడు అవే పరిశ్రమలు ప్రజల ప్రాణాలు తీస్తూ.. ప్రతి రోజు కాలపూట విషాన్ని వెదజల్లుతున్నాయని.. తీరు మార్చుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చెట్ల పోతారం పరిధిలోగల అయ్యమ్మ చెరువు పరిస్థితిపై సోమవారము ఉదయం మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి చెరువు కట్టపైనే ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులో కాలుష్య జలాలు కలవడం మూలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే కు తెలిపారు. ప్రతి రోజు ప్రత్యక్ష నరకం అనుభవించడంతోపాటు.. క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకి ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా తమ బతుకులు చిద్రమవుతున్నాయని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గడ్డపోతారం పరిధిలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉపాధి లభించడంతోపాటు ప్రజలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తారని పరిశ్రమల ఏర్పాటుకు అంగీకారం తెలిపితే.. నేడు అవే పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తూ స్థానిక చెరువులను తమ రసాయన జలాలతో కాలుష్యం చేస్తూ ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై వివిధ సందర్భాల్లో తీరు మార్చుకోవాలని పరిశ్రమల యాజమాన్యాలకు సైతం సూచించినప్పటికిని.. ఎలాంటి మార్పు కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. చెరువుల్లోకి కాలుష్య జలాలు వదలడం మూలంగా స్థానికంగా వ్యవసాయ రంగం పూర్తిగా విధ్వంసం కావడంతో పాటు పశుపక్షాదులు సైతం ప్రాణాలు కోల్పోతున్నాయని తెలిపారు. మహిళలకు వివిధ రకాల క్యాన్సర్లు సోకి నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలను వదిలివేసి వలసలు వెళ్లాల్సిన పరిస్థితిలు ఉత్పన్నమవు తున్నాయని తెలిపారు. ప్రజల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని.. అవసరమైతే కాలుష్య పరిశ్రమలను తరిమికొడతామని హెచ్చరించారు. కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమల పై ప్రజలు నేరుగా ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మీ నిర్లక్ష్యం.. చేతగానితనం మూలంగానే పరిశ్రమలు విచ్చలవిడిగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని అన్నారు. అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. చెట్ల పోతారం నుండి కిష్టాయపల్లి, గండి చెరువు, కృష్ణారెడ్డిపేట చెరువు మీదుగా నక్క వాగు వరకు 6 ఫీట్ డయా పైపు లైన్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. చెరువు పరిధిలో కట్టుదిట్టమైన ఫెన్సింగ్ నిర్మాణం చేసి పశువులు వెళ్లకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. స్థానికంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న 14 పరిశ్రమలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి అయ్యమ్మ చెరువులోని కాలుష్య జలాలను పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏమీ లేదని.. ఇక నుండి పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలని.. కాలుష్య జలాలను వదిలితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కాలుష్య జలాలను వదులుతున్న పరిశ్రమలు సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పిసిబి ఈఈ కుమార్ పాఠక్, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్,గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నరసింహ, ప్రకాష్ చారి, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

**- ఎస్పీ రోహిత్ రాజు - ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలనుపాటించాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్13(మీడియా టుడే):**
ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రిండానికి ఏర్పాటు చేసిన అరైవ్- అ లైవ్ క్యాంపైన్ - 2026లో భాగంగా ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఎంసీబీటి ఐటిఐ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరైవ్ -- అ లైవ్ అవగాహనా కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.సోమవారం నాడు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రిచ్చువచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి




దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచు కుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ సుజాత,ఆర్టీఓ వెంకటరమణ,స్థానిక కార్పొరేటర్ నూకల సరిత,మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్,చీనా× జీజు మొహమ్మద్ అలీ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్వంచ సీఐ సతీష్,ఎస్సైలు నాగరాజు,జీవన్ భారీ సంఖ్యలో విద్యార్దినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలి

**సిఐ రామకృష్ణారెడ్డి**



**నడిగూడెం ,ఏప్రిల్ 13 (మీడియా టుడే)**
వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి కోరారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్-ఎలైవ్ నినాదంతో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని నడిగూడెం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ దున్నా శ్రీనివాస అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నేటి నుండి ఏప్రిల్ 18 వరకు భద్రత వారోత్సవాల పై ప్రజలను భాగస్వామ్యం చేసేం దుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగా హన కల్పించడం, అత్యవసరమని సంవత్సరం జరిగే రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణమవుతు న్నాయని అన్నారు .అతివేగంగా వెళ్లి ప్రాణాలు తీసుకోవద్దని,ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.సెల్ఫ్ డ్రైవింగ్ ముఖ్యమని అన్నారు. అతివేగంతో వెళ్లి ప్రమాద బారిన పడి కుటుంబంలో విషాదం మిగల్చవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని వాహనదారులను కోరారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎంపీడీవో మాల్సూర్ నాయక్, ఎస్సై జి అజయ్ కుమార్, ఏపిఎం దుర్గాప్రసాద్,ఏవో మల్సూర్,పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్,ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు,ఆర్ఐ గోపాలరావు,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జిపిఓ కోటయ్య,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్న మనీషా,కాసాని శైలజ, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘాల నాయకులు గ్రామస్తులు,యువజన సంఘాలు,వాహనదారులు పాల్గొన్నారు.

# తర్మికల్ గ్రామంలో “అరైవ్ అలైవ్” కార్యక్రమానికి శ్రీకారం






**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 13**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం,అరైవ్ అలైవ్ పై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ అలైవ్ లో భాగం గా రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కల్వకుర్తి మండలం తర్మికల్ గ్రామపంచాయతీలో సోమవారం “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు గ్రామ భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల భద్రత, సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో సర్పంచులు, యువత, అధికారులు కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా గ్రామాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న ప్రమాదాలు కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామాల్లో ఆరోగ్యం, విద్యతో పాటు ప్రజల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా గుడుంబా, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించే గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలను కాపాడగల ప్రథమ చికిత్స, ముఖ్యంగా సిపిఆర్ (జూ=) నిర్వహణపై ప్రజలకు శిక్షణ ఇచ్చారు. కలెక్టర్ గ్రామంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాలను పరిశీలించి, వాహనదారులకు స్పష్టంగా రహదారి కనిపించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... జిల్లా పోలీస్ శాఖ నుండి ప్రమాదాల నివారణపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలతో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవో చిన్న బాలు, గ్రామ సర్పంచి వరలక్ష్మి, కల్వకుర్తి డి.ఎస్.పి, తాహసిల్దార్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిహారంతో ప్రాణాల విలువ ముగిసింది

**కానీ,ప్రమాదంపై విచారణ కొనసా. గుతుంది - కార్మికుల ప్రాణం కాపాడే పోరాటం ఎక్కడ**

**కార్మిక సంఘాలు నిజంగా పోరాడుతున్నాయా... లేక స్పందనకే పరిమితమా?**



**మణుగూరు, ఏప్రిల్ 13(మీడియా టుడే):**

సింగరేణి, మణుగూరు ఏరియా ఓసి –2 గనిలో జరిగిన ప్రమాదం తర్వాత మరోసారి కార్మికుల ప్రాణాలకు పరిహారంతో విలువ కట్టి కార్మికుడి మృతిపై అటు సింగరేణి, ఇటు దుర్గ కంపెనీ యాజమాన్యం చేతులు దులుపుకున్నారు. కానీ కార్మికులలో ఒక చర్చ ప్రారంభమై చనిపోయిన కార్మికులకు పరిహారం ప్రకటిస్తే సరిపోతుందా? అదే న్యాయమా? అనే ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈరోజు ప్రైవేట్ కంపెనీ కార్మికుడు ప్రాణాలు కోల్పోతే, రేపు అదే పరిస్థితి మరో కార్మికుడికి రాకుండా ఎవరు హామీ ఇస్తారు?కార్మిక సంఘాలు ఈ విషయంలో కార్మికులకు ఏమి చెప్పాలనుకుంటున్నాయి? కేవలం పరిహారం కోసం మాత్రమే పోరాడుతున్నాయా? లేక కార్మికుల ప్రాణ భద్రత, హక్కుల కోసం కఠినంగా నిలబడుతున్నాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రమాదం జరిగిన తర్వాత నాయకులు వచ్చి నష్టపరిహారం కోసం పరితపించడం సరిపోతుందా? ముందుగానే భద్రతా చర్యలు అమలు చేయించాల్సిన బాధ్యత ఎవరికి చెందుతుంది?ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే స్పందించే రాజకీయాలు ఎందుకు? అనే విమర్శలు వినిపిస్తున్నాయి. గోడలపై రాసిన రక్షణ సూత్రాలు కేవలం చూపు కోసం మాత్రమేనా? లేక వాటిని అమలు చేయడానికి ఉన్నవా? మొత్తానికి, ప్రాణాలు కోల్పోయిన తర్వాత పరిహారం ప్రకటించడం కంటే ముందుగానే ప్రాణాలు కాపాడే వ్యవస్థ అవసరమని కార్మికులు స్పష్టం చేస్తున్నారు. కార్మికుల హక్కులు, వారి ప్రాణాలకు నిజంగా ఎవరు దిక్కు? అనే ప్రశ్నకు సమాధానం ఇప్పటికైనా రావాల్సిన అవసరం ఉంది.

**ప్రమాదంపై సా.....గుతున్న విచారణ**

**మర్చిపోయే వరకు సాగుతుందా**

మణుగూరు ఓపెన్‌కాస్ట్--2 గనిలో జరిగిన డంపర్ టైర్ పేలుడు ప్రమాదంపై విచారణ కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన నివేదిక వెలువడకపోవడం అనుమానాలకు తావిస్తోంది.అయితే టైర్ పేలడానికి గల అసలు కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. టైర్ నాణ్యత లోపమా? అధిక లోడ్ కారణమా? లేక నిర్వహణలో నిర్లక్ష్యమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఘటనపై ఓబీ కంపెనీ యాజమాన్యం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోవడం గమనార్హం. ఇదే సమయంలో వాహనానికి సంబంధించిన కంపెనీ మాత్రం “ప్రాథమిక సమాచారం అందించాం” అని చెబుతున్నా, పూర్తి స్థాయి సాంకేతిక నివేదికను బయటపెట్టలేదు.ప్రమాదం అనంతరం సాంకేతిక బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించిందా? వాహన మెయింటెనెన్స్ రికార్డులు, టైర్ స్థితి, భద్రతా ప్రమాణాలను పరిశీలించారా? అనే అంశాలపై అధికారిక వివరాలు అందుబాటులోకి రాకపోవడం మరింత అనుమానాలను పెంచుతోంది.కార్మికులు మాత్రం ప్రమాదం పై విచారణ త్వరగా ముగించి స్పష్టమైన కారణాలు బయటపెట్టాలని అటు యాజమాన్యాలను, కార్మిక సంఘాలను కోరుతున్నాయి.ఐతే ప్రమాదం జరిగి 15 రోజూలు దాటినా విచారణ మాత్రం కొనసాగుతుండడం పై అనేక ప్రశ్నలకు తావిస్తోంది.భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జగకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.మొత్తానికి ఈ ప్రమాదంపై విచారణ కార్మికుల నిర్లక్ష్యమా మరేదైనా సాంకేతిక సమస్య అన్నది తెలుసుకోవడం కోసం జరుగుతుందా... లేక కాలంతో పాటు ఈ ఘటన కూడా మర్చిపోతారా అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

**కార్మిక సంఘాలు నిజంగా పోరాడుతున్నాయా?కార్మికుల ప్రాణాలపై రాజీ ఎందుకు?**

ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే స్పందిస్తూ నష్టపరిహారం కోసం ఆందోళనలు చేయడం పై కార్మిక సంఘాల పాత్రపై కూడా గట్టిగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కార్మికుల ప్రాణ భద్రత కోసం ముందస్తుగా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయించడంలో సంఘాలు ఎంతవరకు నిజాయితీగా పనిచేస్తున్నాయన్నది సంధానం లేని ప్రశ్న.కార్మికుల ప్రాణాలు పోయిన తర్వాత పరిహారం కోసం పోరాడటం కాకుండా, ప్రమాదాలు జరగకుండా నిలువరించే పోరాటం ఎందుకు కనిపించడం లేదు? కార్మికుల హక్కులు, భద్రత కోసం సంఘాలు కఠినంగా నిలబడుతున్నాయా... లేక కేవలం ఘటనల తర్వాత స్పందించే పాత్రకే పరిమితమైపోతున్నాయా? అనే ప్రశ్నలు కార్మిక వర్గంలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.ప్రాణం కాపాడే పోరాటమే నిజమైన కార్మిక ఉద్యమం కాదా?” అనే ప్రశ్నకు కార్మిక సంఘాలు సమాధానం చెప్పాలి.

# అజయ్ తండా గ్రామంలో విజయవంతమైన రోడ్డు భద్రత వారోత్సవాల సమావేశం



**నేలకొండపల్లి ఏప్రిల్ 13 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని అజయ్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి పదాన్నిగా 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతా వారోత్సవాల సమావేశం భైరవుని పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తేజావత్ శివాజీ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లతీఫ్.కార్యదర్శి సురేష్.ఉప సర్పంచ్ పూల్ సింగ్.కానిస్టేబుల్ రాజేష్, ప్రధానోపాధ్యాయులు రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు గార్లు , అంగన్వాడి టీచర్ చంద్రావతి, డ్వాక్రా సంఘం వివో కవిత,డీలర్ తులసిరామ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తేజావత్ నరేష్, వార్డు మెంబర్ సుశీల,బానోతు లక్ష్మణరావు,రుక్మిణి,రమణి యువకులు మహిళలు పాల్గొన్నారు.

# దోమల సమస్యకు చెక్ పెట్టాలి

**జోనల్ కమిషనర్‌కు సాయిజెన్ వినతి**

**చెరువుల్లో గుర్రపు డెక్క పెరుగుదలతో ప్రజలకు ఇబ్బందులు**

**- నిధులు ఉన్నా పనులు ఆలస్యం**



**ఉప్పల్, ఏప్రిల్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**

నాచారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు మరియు పటేల్ కుంట చెరువుల్లో విపరీతంగా గుర్రపు డెక్క పెరగడంతో దోమల సమస్య తీవ్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.గుర్రపు డెక్క తొలగింపు పనుల కోసం రూ.1.20 కోట్లు మంజూరు చేసినప్పటికీ, దాదాపు రెండు నెలలు గడిచినా పనులు ప్రారంభం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని ఆయన పేర్కొన్నారు. అధికారుల అలసత్వం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే పనులు ప్రారంభించాలని కమిషనర్‌ను కోరారు.వినతిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వెంటనే పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్‌లో ఎన్నికల కోసం గళమెత్తిన కాలనీ వాసులు

**పది సంవత్సరాలుగా ఎన్నికలు లేవని ఆగ్రహం**

**- రాజకీయ జోక్యంతో అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శలు**

**- తక్షణమే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్**

**ఉప్పల్, ఏప్రిల్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**

వెంకట్ రెడ్డి నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని కాలనీ వాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో కాలనీ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసోసియేషన్‌లో రాజకీయ ప్రభావం పెరగడం వల్ల అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకులు అసోసియేషన్ పదవుల్లో కొనసాగడం వల్ల పారదర్శకత లోపించిందని విమర్శించారు.

**రాజకీయాలకు అతీతంగా ఎన్నికలు జరపాలి**

రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, రాజకీయాల్లో ఉన్న వ్యక్తులు అసోసియేషన్ ఎన్నికల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు.

**అధ్యక్షుడి వైఖరిపై అసంతృప్తి**

ప్రస్తుతం ఉన్న అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌ను పట్టించుకోకపోవడం, ఎన్నికలు అవసరం లేదని చెప్పడం పట్ల కాలనీవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఎన్నికలు సక్రమంగా నిర్వహించలేదని ఆరోపించారు.

**ప్రజాస్వామ్యమా? రాచరికమా**

“మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక రాచరిక పాలనలో ఉన్నామా?” అంటూ కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసోసియేషన్ బైల్స్ ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అని గుర్తుచేశారు.

**చట్టపరమైన చర్యలకు హెచ్చరిక**

తక్షణమే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుని ఎన్నికలు నిర్వహించేలా ముందుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు.

# అనుమతి లేని మీసేవ కేంద్రంపై సీజ్

**ఉప్పల్ ఎమ్మార్వో చౌహాన్ చర్య**

**వెంకట్ రెడ్డి నగర్‌లో అక్రమ నిర్వహణపై దాడి**

**- ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచన**




**ఉప్పల్, ఏప్రిల్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**

వెంకట్ రెడ్డి నగర్‌లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మీసేవ కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మార్వో చౌహాన్ సీజ్ చేశారు. స్థానికులు ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మార్వో స్వయంగా కేంద్రాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సమయంలో కేంద్రం అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు గుర్తించడంతో వెంటనే సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో చౌహాన్ మాట్లాడుతూ, అనుమతి లేకుండా మీసేవ కేంద్రాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .ఇటీవల కొందరు ఇంటర్నెట్ సెంటర్ల పేరిట మీసేవ బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, అధికారిక అనుమతులు ఉన్న కేంద్రాలనే వినియోగించాలని సూచించారు.

# దళిత క్రైస్తవుల షెడ్యూల్డ్ కులాల హోదా

## మతం మారితే కులం మారుతుందా



**నేలకొండపల్లి ఏప్రిల్ 13 మీడియా టుడే**

రాజ్యాంగ, సామాజిక మరియు నైతిక సమర్థనభారతదేశ రిజర్వేషన్ల వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రశ్న"మతం మారితే కులం మారుతుందా?"---అనే దానికి భారత సమాజం స్పష్టమైన అనుభవపూర్వక సమాధానం ఇస్తోంది: "లేదు". అయినప్పటికీ, 1950 నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తర్వు మరియు ఇటీవల 'చింతడ ఆనంద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' (24 మార్చి 2026) కేసులో వెలువడిన తీర్పు.. కులం అనేది ఒక వ్యక్తి అనుసరించే మతంపై ఆధారపడి ఉంటుందనే వాదనను కొనసాగిస్తున్నాయి. ఈ మినహాయింపు కేవలం ఒక చారిత్రక పొరపాటు మాత్రమే కాదు; ఇది రాజ్యాంగం వాగ్దానం చేసిన సమానత్వానికి (ఆర్టికల్ 14, 15, 17), సామాజిక వాస్తవానికి మరియు మత స్వేచ్ఛకు (ఆర్టికల్ 25) విరుద్ధమని చెప్పాలి.భారత రాజ్యాంగం ఎస్సీ హోదాను అస్పృశ్యత మరియు కుల వివక్ష వల్ల కలిగే సామాజిక వెనుకబాటుతనానికి ఒక పరిష్కారంగా భావించింది తప్ప, మతపరమైన అర్హతగా చూడలేదు పైగా మతపరమైన షరతులు లేని సమానత్వం వాగ్దానం చేసింది. ఆర్టికల్ 14 మరియు 15 చట్టం ముందు అందరూ సమానమని, మతం ప్రాతిపదికన వివక్ష చూపకూడదని స్పష్టం చేస్తున్నాయి. ఆర్టికల్ 17 అస్పృశ్యతను "ఏ రూపంలో ఉన్నా" నిషేధించింది. ముఖ్యంగా, ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించిన ఏ రాజ్యాంగ అధికరణ (ఆర్టికల్ 330, 332, 335, 341) మతపరమైన పరీక్షను విధించలేదు. ఆర్టికల్ 341 ప్రకారం, రాష్ట్రపతి షెడ్యూల్డ్ కులాల జాబితాను ప్రకటించే అధికారం కలిగి ఉంటారు. అయితే, 1950లో వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వులోని 3వ పేరా.హిందూ మతాన్ని కాదని ఇతర మతాలను స్వీకరించిన వారికి ఎస్సీ హోదాను నిరాకరించింది. తదనంతర కాలంలో, రాజ్యాంగ సవరణల ద్వారా 1956లో సిక్కులను, 1990లో నవబౌద్ధులను ఈ జాబితాలో చేర్చారు. ఈ విస్తరణ వెనుక ఉన్న తర్కం ఏమిటంటే---సిక్కు లేదా బౌద్ధ మతాల్లోకి మారినప్పటికీ, ఆ వ్యక్తుల సామాజిక స్థితిగతులలో మార్పు రాలేదని, వారు ఇంకా 'అస్పృశ్యత' తాలూకు దుష్ప్రభావాలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గుర్తించింది. మరి అదే తర్కాన్ని క్రైస్తవ లేదా ఇస్లాం మతంలోకి మారిన దళితులకు కూడా ఎందుకు వర్తింపజేయకూడదు? ఈ ఉత్తర్వు' మతం ప్రాతిపదికన దళితుల మధ్య ఒక అదృశ్యపు వివక్ష గోడను నిర్మించడమే. కేవలం భారాతీయ,'హిందూ' మూలాలు కలిగిన మతాలకే ప్రాధాన్యత ఇవ్వడం రాజ్యాంగం ప్రబోధించే లౌకికవాదానికి. సమానత్వాన్ని ప్రభోదించే రాజ్యాంగ తాత్విక విలువలకు గొడ్డలి పెట్టు. మతం మారినా మారని కుల అణచివేత రూపాన్ని సామాజిక శాస్త్రవేత్తలు ఒక 'అనుశీలిత స్థితి' గా పరిగణిస్తారు. అంటే కులం పుట్టుకతో వస్తుంది తప్ప, వ్యక్తి ఎంచుకునే ఆధ్యాత్మిక విశ్వాసంతో అది అంతం కాదు. బాబాసాహెబ్ అంబేద్కర్, ఎం.ఎన్. శ్రీనివాస్, కంచె ఐలయ్య షెఫర్డ్ వంటి సామాజిక వేత్తలు నిరూపించినట్లుగా, భారతీయ క్రైస్తవ సమాజం శూన్యంలో లేదు; అది భారతీయ కుల వ్యవస్థ లోనే ఇమిడి ఉంది. అది మత మార్పిడి తర్వాత కూడా సజీవంగా ఉండే ఒక లోతైన హెచ్చు తగ్గుల సామాజిక నిర్మాణం. కులం అనేది పుట్టుక, వృత్తి మరియు ఆచారాల ద్వారా కొనసాగే ఒక సోపానక్రమ వ్యవస్థ. దళిత క్రైస్తవులు నేటికీ అదే వివక్షను ఎదుర్కొంటున్నారు: ప్రత్యేక స్మశాన వాటికలు, చర్చిలలో వేర్వేరు సీట్లు, కులాంతర వివాహాల నిరాకరణ మరియు గ్రామీణ శ్రమ విపణిలో ఆర్థిక వివక్ష ఇందుకు నిదర్శనం. గ్రామీణ ప్రాంతాల్లో దళిత క్రైస్తవులు ఇప్పటికీ ప్రత్యేక కాలనీలలోనే (దళిత వాడలు) నివసిస్తున్నారు. క్రైస్తవులలో కూడా వివాహాలు కుల ప్రాతిపదికనే జరుగుతున్నాయి తప్ప మత ప్రాతిపదికన కాదు.భారతదేశంలో క్రైస్తవ మతం కేవలం ఒక మతపరమైన సమూహంగా కాకుండా, దేశంలోని సంక్లిష్టమైన సామాజిక మరియు కుల నిర్మాణాలతో పెనవేసుకొని ఉంది. క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ, చాలామంది తమ పూర్వపు కుల గుర్తింపులను, ఆచారాలను వదులుకోలేదు. దీనివల్ల క్రైస్తవులలో కూడా వివిధ సామాజిక వర్గాలు ఏర్పడ్డాయి. భారతీయ క్రైస్తవులు బ్రాహ్మణ, క్షత్రియ, ఛార్డో, నాడార్, ముక్కువార్, రెడ్డి, కమ్మ, కాపు, దళిత, ఆదివాసీ విడిపోయి వున్నారు. కులం మూలంగా వీరి మధ్య ఎలాంటి సామాజిక మత సంబంధాలకు ఆస్కారం, అంగీకారం ఉండదు.కమిషన్ల నివేదికలు మరియు గణాంక ఆధారాలు దళిత క్రైస్తవుల డిమాండ్ కేవలం భావోద్వేగపూరితమైనది కాదు; అది శాస్త్రీయ ఆధారాలతో కూడినది. కాకా కలేల్కర్ కమిషన్ (1955), కులం అనేది మతాతీతమైనదని, క్రైస్తవంలోకి మారిన దళితులు తీవ్రమైన వివక్షను ఎదుర్కొంటున్నారని మొదటిసారిగా గుర్తించింది. మండల్ కమిషన్ (1980), సచార్ కమిషన్ (2006) లు కూడా ప్రస్తావించాయి. రంగనాథ్ మిశ్రా కమిషన్ (2007) నివేదిక అత్యంత కీలకమైనది. "దళితులు మతం మరియు కుల వివక్ష వల్ల కలిగే సామాజిక వెనుకబాటుతనానికి ఒక పరిష్కారంగా భావించింది తప్ప, మతపరమైన అర్హతగా చూడలేదు పైగా మతపరమైన షరతులు లేని సమానత్వం వాగ్దానం చేసింది. ఆర్టికల్ 14 మరియు 15 చట్టం ముందు అందరూ సమానమని, మతం ప్రాతిపదికన వివక్ష చూపకూడదని స్పష్టం చేస్తున్నాయి. ఆర్టికల్ 17 అస్పృశ్యతను "ఏ రూపంలో ఉన్నా" నిషేధించింది. ముఖ్యంగా, ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించిన ఏ రాజ్యాంగ అధికరణ (ఆర్టికల్ 330, 332, 335, 341) మతపరమైన పరీక్షను విధించలేదు. ఆర్టికల్ 341 ప్రకారం, రాష్ట్రపతి షెడ్యూల్డ్ కులాల జాబితాను ప్రకటించే అధికారం కలిగి ఉంటారు. అయితే, 1950లో వెలువడిన రాష్ట్రపతి ఉత్తర్వులోని 3వ పేరా.హిందూ మతాన్ని కాదని ఇతర మతాలను స్వీకరించిన వారికి ఎస్సీ హోదాను నిరాకరించింది. తదనంతర కాలంలో, రాజ్యాంగ సవరణల ద్వారా 1956లో సిక్కులను, 1990లో నవబౌద్ధులను ఈ జాబితాలో చేర్చారు. ఈ విస్తరణ వెనుక ఉన్న తర్కం ఏమిటంటే---సిక్కు లేదా బౌద్ధ మతాల్లోకి మారినప్పటికీ, ఆ వ్యక్తుల సామాజిక స్థితిగతులలో మార్పు రాలేదని, వారు ఇంకా 'అస్పృశ్యత' తాలూకు దుష్ప్రభావాలను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం గుర్తించింది. మరి అదే తర్కాన్ని క్రైస్తవ లేదా ఇస్లాం మతంలోకి మారిన దళితులకు కూడా ఎందుకు వర్తింపజేయకూడదు? ఈ ఉత్తర్వు' మతం ప్రాతిపదికన దళితుల మధ్య ఒక అదృశ్యపు వివక్ష గోడను నిర్మించడమే. కేవలం భారాతీయ,'హిందూ' మూలాలు కలిగిన మతాలకే ప్రాధాన్యత ఇవ్వడం రాజ్యాంగం ప్రబోధించే లౌకికవాదానికి. సమానత్వాన్ని ప్రభోదించే రాజ్యాంగ తాత్విక విలువలకు గొడ్డలి పెట్టు. మతం మారినా మారని కుల అణచివేత రూపాన్ని సామాజిక శాస్త్రవేత్తలు ఒక 'అనుశీలిత స్థితి' గా పరిగణిస్తారు. అంటే కులం పుట్టుకతో వస్తుంది తప్ప, వ్యక్తి ఎంచుకునే ఆధ్యాత్మిక విశ్వాసంతో అది అంతం కాదు. బాబాసాహెబ్ అంబేద్కర్, ఎం.ఎన్. శ్రీనివాస్, కంచె ఐలయ్య షెఫర్డ్ వంటి సామాజిక వేత్తలు నిరూపించినట్లుగా, భారతీయ క్రైస్తవ సమాజం శూన్యంలో లేదు; అది భారతీయ కుల వ్యవస్థ లోనే ఇమిడి ఉంది. అది మత మార్పిడి తర్వాత కూడా సజీవంగా ఉండే ఒక లోతైన హెచ్చు తగ్గుల సామాజిక నిర్మాణం. కులం అనేది పుట్టుక, వృత్తి మరియు ఆచారాల ద్వారా కొనసాగే ఒక సోపానక్రమ వ్యవస్థ. దళిత క్రైస్తవులు నేటికీ అదే వివక్షను ఎదుర్కొంటున్నారు: ప్రత్యేక స్మశాన వాటికలు, చర్చిలలో వేర్వేరు సీట్లు, కులాంతర వివాహాల నిరాకరణ మరియు గ్రామీణ శ్రమ విపణిలో ఆర్థిక వివక్ష ఇందుకు నిదర్శనం. గ్రామీణ ప్రాంతాల్లో దళిత క్రైస్తవులు ఇప్పటికీ ప్రత్యేక కాలనీలలోనే (దళిత వాడలు) నివసిస్తున్నారు. క్రైస్తవులలో కూడా వివాహాలు కుల ప్రాతిపదికనే జరుగుతున్నాయి తప్ప మత ప్రాతిపదికన కాదు.భారతదేశంలో క్రైస్తవ మతం కేవలం ఒక మతపరమైన సమూహంగా కాకుండా, దేశంలోని సంక్లిష్టమైన సామాజిక మరియు కుల నిర్మాణాలతో పెనవేసుకొని ఉంది. క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ, చాలామంది తమ పూర్వపు కుల గుర్తింపులను, ఆచారాలను వదులుకోలేదు. దీనివల్ల క్రైస్తవులలో కూడా వివిధ సామాజిక వర్గాలు ఏర్పడ్డాయి. భారతీయ క్రైస్తవులు బ్రాహ్మణ, క్షత్రియ, ఛార్డో, నాడార్, ముక్కువార్, రెడ్డి, కమ్మ, కాపు, దళిత, ఆదివాసీ విడిపోయి వున్నారు. కులం మూలంగా వీరి మధ్య ఎలాంటి సామాజిక మత సంబంధాలకు ఆస్కారం, అంగీకారం ఉండదు.కమిషన్ల నివేదికలు మరియు గణాంక ఆధారాలు దళిత క్రైస్తవుల డిమాండ్ కేవలం భావోద్వేగపూరితమైనది కాదు; అది శాస్త్రీయ ఆధారాలతో కూడినది. కాకా కలేల్కర్ కమిషన్ (1955), కులం అనేది మతాతీతమైనదని, క్రైస్తవంలోకి మారిన దళితులు తీవ్రమైన వివక్షను ఎదుర్కొంటున్నారని మొదటిసారిగా గుర్తించింది. మండల్ కమిషన్ (1980), సచార్ కమిషన్ (2006) లు కూడా ప్రస్తావించాయి. రంగనాథ్ మిశ్రా కమిషన్ (2007) నివేదిక అత్యంత కీలకమైనది. "దళితులు మతం మారిన తర్వాత కూడా వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో ఎటువంటి మార్పు రాలేదు. కాబట్టి ఎస్సీ హోదాను మతంతో ముడిపెట్టడం రాజ్యాంగ విరుద్ధం" అని స్పష్టం చేస్తూ 1950 ఉత్తర్వును రద్దు చేయాలని సిఫార్సు చేసింది. దేశ్‌పాండే మరియు బాప్నా అధ్యయనం (2008) నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్ కోసం చేసిన ఈ అధ్యయనంలో, దళిత క్రైస్తవుల ఆర్థిక స్థితిగతులు హిందూ దళితుల కంటే మెరుగ్గా ఏమీ లేవని, అనేక సందర్భాల్లో వారు అత్యంత వెనుకబడి ఉన్నారని గణాంకాలతో నిరూపించారు.అంతర్జాతీయ మానవ హక్కుల దృక్పథం ఐక్యరాజ్యసమితి (యు ఎన్ ) మరియు ఇతర అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు కుల వివక్షను 'వంశానుపత వివక్ష' గా గుర్తిస్తున్నాయి. భారతదేశం సంతకం చేసిన ఒప్పందం ప్రకారం,కులం లేదా వంశం ఆధారంగా జరిగే ఏ రకమైన వివక్షనైనా ప్రభుత్వం అరికట్టాలి. మతం ప్రాతిపదికన రక్షణలను నిరాకరించడం ఈ అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధం. మత మార్పిడి అనేది అణచివేత నుండి తప్పించుకోవడానికి చేసే ప్రయత్నమని, దానికి శిక్షగా ప్రభుత్వం రిజర్వేషన్లు తొలగించడం మానవ హక్కుల ఉల్లంఘన అని హ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది.కొంత మంది దళితులు కుల వివక్ష నుండి విముక్తి కోసం క్రైస్తవ మతాన్ని స్వీకరించారు, కానీ అది సామాజికంగా వారిని విముక్తులను చేయలేక విముక్తి మార్గంలో మత మార్పిడి వైఫల్యం అయ్యింది. దళితులపై దాడులు చేసేవారు వారి కుల మూలాలను చూసి దాడులు చేస్తున్నారు తప్ప వారి నూతన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని చూసి కాదు. ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం-1989 దళిత క్రైస్తవులకు వర్తించకపోవడం ఒక దుర్భర పరిస్థితిని సృష్టిస్తోంది: ఆధిపత్య కుల వ్యవస్థ వారిని అవమానించడానికి 'దళితులు'గా గుర్తిస్తుంది, కానీ ప్రభుత్వం మాత్రం హక్కులు ఇవ్వడానికి వారిని 'దళితులు'గా గుర్తించదు.చింతడ ఆనంద్ తీర్పు ఈ వైరుధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక పాస్టర్‌పై కులపరమైన దూషణలు జరిగినప్పుడు.అతను క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నందున 1950 ఉత్తర్వు ప్రకారం అతని ఎస్సీ హోదా రద్దవుతుందని, తద్వారా అత్యాచార నిరోధక చట్టం కింద రక్షణ లభించదని కోర్టు పేర్కొంది. ఇది కేవలం చట్టం యొక్క అక్షర క్రమాన్ని అనుసరించడమే తప్ప, సామాజిక వాస్తవాలను మరియు రాజ్యాంగం ఆశించిన సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. మత స్వేచ్ఛ మరియు ఆర్థిక అడ్డంకులు ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి నచ్చిన మతాన్ని స్వీకరించే హక్కును ఇస్తోంది. అయితే, ప్రస్తుత వ్యవస్థ మతం మారితే విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్పులు మరియు చట్టపరమైన రక్షణలు కోల్పోతారని హెచ్చరించడం ద్వారా ఒక రకమైన 'ఆర్థిక శిక్ష'ను విధిస్తోంది. ఇది పరోక్షంగా మత స్వేచ్ఛను హరించడమే. ఎస్సీ హోదాను దళిత క్రైస్తవులకు విస్తరించడం వల్ల ఎవరి మత సిద్ధాంతాలు మారవు; కేవలం సామాజిక వెనుకబాటుతనానికి ప్రభుత్వం ఇచ్చే రక్షణలు మతాతీతంగా అందుతాయి.ఈ అంశంపై ప్రధాన రాజకీయ పార్టీల వైఖరి చర్చనీయాంశంగా ఉంది. కాంగ్రెస్ మరియు ఇతర ప్రాంతీయ పార్టీలు ( వై ఎస్ ఆర్ సి పి , డి ఎం కె ) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. సామాజిక న్యాయం అందరికీ అందాలని ఇవి వాదిస్తున్నాయి. హిందూ మతం నుండి విడిపోయిన మతాలకు (సిక్కు, బౌద్ధ) మాత్రమే ఎస్సీ హోదా ఉండాలని, అబ్రహామిక్ మతాలకు ఇది వర్తించకూ డదని బ్రాహ్మణీయ కుల వ్యవస్థను కొనసాగించేలా బీజేపీ వాదిస్తోంది. ఇది మత మార్పిడులను ప్రోత్సహిస్తుందని వారి ఆందోళన.సామాజిక న్యాయం కోసం దిద్దుబాటు చర్యలు దళిత క్రైస్తవుల డిమాండ్ కేవలం రిజర్వేషన్ల కోసం మాత్రమే కాదు; అది ఒక గుర్తింపు కోసం, ఆత్మగౌరవం కోసం. కులం అనేది ఒక సామాజిక వాస్తవం అయినప్పుడు, దానికి ఇచ్చే పరిహారం (రిజర్వేషన్) కూడా సామాజిక ప్రాతిపదికనే ఉండాలి కానీ మత ప్రాతిపదికన కాదు. పార్లమెంటరీ చట్ట సవరణ ద్వారా1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని 3వ పేరాను తొలగించి, ఎస్సీ హోదాను, అత్యాచార నిరోధక చట్టాన్ని మతంతో సంబంధం లేకుండా దళితులందరికీ ఈ చట్టం వర్తింపజేయాలి. ప్రస్తుతం విచారణలో ఉన్న జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ కేవలం సాంకేతిక అంశాలకు పరిమితం కాకుండా, దళిత క్రైస్తవులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి వివక్షను పరిగణనలోకి తీసుకోవాలి. చివరగా, అంబేద్కర్ కలలుగన్న కుల రహిత సమసమాజం సిద్ధించాలంటే, రాజ్యాంగ రక్షణలు మతం పేరుతో ఆగిపోకూడదు. కంచె చేను మేసినట్టుగా రాజ్యమే తన బలహీన ప్రజల పట్ల అణిచివేతకు పాల్పడకూడదు. వివక్ష ఎక్కడ ఉంటే అక్కడ రాజ్యాంగం తన రక్షణ కవచాన్ని అందించాలి. అప్పుడే భారతదేశం నిజమైన లౌకిక మరియు ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా వెలుగొందుతుంది. పార్లమెంటు 1950 ఉత్తర్వును సవరించి మతపరమైన ఆంక్షలను తొలగించాలి లేదా సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఆర్టికల్ 14, 15లకు విరుద్ధమైన ఈ ఆంక్షలను కొట్టివేయాలి. జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిషన్ నివేదిక కేవలం మతపరమైన ఊహల ఆధారంగా కాకుండా, క్షేత్రస్థాయి సామాజిక వివక్ష ఆధారంగా ఉండాలి. దళిత క్రైస్తవుల క్లెయిమ్ రాజ్యాంగ తర్కం, సామాజిక సాక్ష్యాలు మరియు సామాజిక న్యాయంపై ఆధారపడి ఉంది. కులం అనేది విశ్వాసం కాదు; అది అణచివేతకు గురవుతున్న ఒక జీవన వాస్తవం. ఈ వాస్తవాన్ని గుర్తించినప్పుడే భారత సామాజిక న్యాయ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. దళిత క్రైస్తవుల పోరాటం కేవలం రిజర్వేషన్ల కోసం కాదు; ఇది భారతదేశం ఒక లౌకిక మరియు సమసమాజ రిపబ్లిక్‌గా కొనసాగడానికి ఒక పరీక్ష. (బైరం ప్రసాదరావు ఫ్రీలాన్స్ జర్నలిస్టు నేలకొండపల్లి)

# ఐటీసీ సారపాకలో వేతన ఒప్పందం జాప్యం కార్మికుల ఆందోళన

**వేతనాల పెంపు, హామీల అమలుపై నిర్లక్ష్యం**

**కార్మికుల సమస్యలపై తక్షణ జోక్యం కోరిన ఐఎన్టీయూసీ మిత్రపక్షాలు.**



**భద్రాచలం,ఏప్రిల్ 13(మీడియా టుడే):**

ఐటీసీ కర్మాగారంలో 14వ వేతన ఒప్పందం ఆలస్యం కావడంతో కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో వరంగల్ కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలో యాజమాన్యం,గుర్తింపు సంఘం నిర్లక్ష్య ధోరణి వల్ల కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని తెలిపారు. గత ఆరు నెలలుగా వేతన ఒప్పంద చర్చలు సాగుతున్నప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం ఆందోళనకరమన్నారు.పరిశ్రమ ఉత్పత్తి 70 వేల టన్నుల నుంచి 8 లక్షల టన్నులకు పెరిగినా, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదని పేర్కొన్నారు. వేతనాలు పెంచడం, పరిమితి లేని వైద్య సౌకర్యం, పదవీ విరమణ ప్రయోజనాలు, బంగారు నాణెం, శ్రీరామనవమి సందర్భంగా చెల్లింపు సెలవు, ఉద్యోగ భద్రత వంటి అనేక హామీలు ఇచ్చి గుర్తింపు సంఘం గెలిచిందని, అయితే ఇప్పటివరకు వాటిని అమలు చేయలేదని విమర్శించారు.ప్రస్తుతం యాజమాన్యం నష్టాల పేరుతో కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. అలాగే నియామకాల విషయంలో స్పష్టత లేకపోవడం, కాంట్రాక్ట్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం పరిస్థితిని మరింత విషమం చేస్తోందన్నారు.ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె నోటీసులు ఇచ్చి, నిరాహార దీక్షలు ప్రారంభించినట్లు తెలిపారు. ఏ క్షణంలోనైనా సమ్మెకు దారి తీసే పరిస్థితి ఉందని హెచ్చరించారు.ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని తక్షణమే జోక్యం చేసుకుని పరిశ్రమలో శాంతి భద్రతలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు వినోద్, సలీం, పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం, కూచిపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్**



**నడిగూడెం, ఏప్రిల్ 13 (మీడియా టుడే):-**

రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన పడొద్దని రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల నడిగూడెం "ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని", కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించినట్లయితే ధాన్యం ఏరకం 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ రకం 2369 రూపాయలుగా నిర్ధారించినట్లు తెలిపారు. వీటితోపాటు బోనస్ 500 రూపాయలు లభిస్తాయి అని తెలిపారు. ధాన్యం విక్రయించిన 48 గంటలలో రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని సూచించారు.ధాన్యం విక్రయించే రైతులు తప్పక పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్ తప్పక తీసుకురావాలని సూచించారు. ధాన్యంలో తేమ,తాలు,మట్టి పెల్లెలు లేకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్, కాగిత రామచంద్రపురం సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, కేశవాపురం సర్పంచ్ గోసుల రాజేష్, తహశీల్దార్ సోమపొంగు సూరయ్య, ఎంపీడీవో మాల్సూరు నాయక్, ఎస్సై అజయ్ కుమార్, ఏవో గోలి మల్సూర్, ఏపిఎం దుర్గాప్రసాద్, ఆర్ ఐ గోపాలకృష్ణ, ఏ ఈ ఓ లు నిమ్మ పిచ్చయ్య, రేణుక, పి ఏ సి ఎస్ పర్సనల్ ఇంచార్జ చంద్రకళ, సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జ్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుండు శీను, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు గుండు పాపయ్య, దోసపాటి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్, లింగారెడ్డి, ఉపేందర్, కాసాని గోపీనాథ్ కాసాని శివ కృష్ణ, , తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా పట్టణ అధ్యక్షులు కంకల

**వలిగొండ ఏప్రిల్ 13 మీడియా టుడే**

పట్టణ కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీకి సేవలు అందించాను కానీ కొన్ని నా వ్యక్తిగత కారణాల వల్ల పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను పార్టీకి పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు నేను ప్రస్తుతం సిద్ధంగా లేనందున నేను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని పత్రికా మిత్రులకు తెలియజేస్తున్నాను, ఇప్పటి వరకు నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### -జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 13 :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 229 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం: సిఐటియు

**వలిగొండ ఏప్రిల్ 13 మీడియా టుడే**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాని స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని తీసుకువచ్చే ప్రయత్నాన్ని అడ్డుకుందామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి ల సందర్భంగా సోమవారం స్థానిక వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆఫీసు వద్ద ఉన్న హమాలి కార్మిక సంఘం సిఐటియు ఆఫీసులో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో హమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుజన్ని జంగయ్య అధ్యక్షతన భారత రాజ్యాంగం -పరిరక్షణ -సవాళ్లు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగం లోని పొందుపరిచిన ప్రాథమిక విధులు ఆదేశిక సూత్రాలను తుంగలో తొక్కుతూ ప్రజాస్వామ్యాన్ని కూలి చేస్తు నియంత పాలన కొనసాగిస్తుందని అన్నారు, ప్రభుత్వ పెద్దలు రాజ్యాంగంలో ఉన్న లౌకిక సోషలిస్ట్ సామ్యవాద పదాలు ఉచ్చరించే అందుకు జంకుతారని అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను భిన్నంగా మనువాద సిద్ధాంతాలు అమలు చేసేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలలో ఆర్ఎస్ఎస్ వ్యక్తులను నియామకాలు చేపడుతున్నారని విమర్శించారు.పేద ప్రజలను విద్య,వైద్యం కు దూరంగా నెట్టివేస్తుందని అన్నారు.స్వాతంత్రానికి పూర్వం కార్మికులు తమ ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం రద్దుచేసి వాటి స్థానంలో బడా పెట్టుబడిదారులకు మరియు డబ్బులు ఎక్కువ ఉన్న వాళ్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని అన్నారు ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు గాని సమ్మె చేసే హక్కు గాని రాయబారాలు సంప్రదించుకులు లేకుండా చేసి కార్మికుల్ని బానిసలుగా మార్చే ప్రయత్నాలు చేస్తుందని అన్నారు ఆశయ సాధన కోసం పార్టీలకు అ తీతంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక సంఘీభావ నిధి కార్మికుల నుండి వసూలు చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మొగిలిపాక ఎల్ల స్వామి టౌన్ అధ్యక్ష కార్యదర్శులు మల్గా బీరప్ప పోలేపాక శంకర్, గాడి పెల్లి నరసింహ, పూష స్వామి, కొనపూరి భీమయ్య, రాములు, బూడిగే కిష్టయ్య, రాపోలు ఎల్లయ్య, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మర్కుక్ ఏప్రిల్ 13 (మీడియా టుడే)మార్కుక్ మండలం**

పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి. ఆంక్షా రెడ్డిమాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 3.వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పంట రుణమాఫీ రైతు భరోసా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు.500 కే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగల నర్సింలు ,మంగి కిషన్, లక్ష్మణ్,కొండల్ రెడ్డి,రాజయ్య,రాజేష్,వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# గోపరాజుపల్లి నుండి వేములకొండ దుప్పెల్లి వరకు బీటీ రోడ్డు నిర్మించాలి : సిపిఎం

**వలిగొండ ఏప్రిల్ 13 మీడియా టుడే**

మండల పరిధిలోనిగోపరాజుపల్లి గ్రామం నుండి వేములకొండ వరకు మరియు గోపరాజు పల్లి గ్రామం నుండి దుప్పెల్లి వరకు బిటి రోడ్డును వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సోమవారం మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో సిపిఎం పోరుబాట సందర్భంగా స్థానిక సమస్యలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి వేములకొండ బ్యాంకు పనులు మరియు వ్యవసాయ పనుల నిమిత్తం అనునిత్యం రైతులు ప్రజలు ప్రయాణం కొనసాగించే వేములకొండ గోపరాజుపల్లి రోడ్డు పూర్తిగా గుంతలమయంతో వారందరినీ తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని అదేవిధంగా గోపరాజు పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ మీదుగా దుపెల్లి గ్రామానికి వెళ్లే లింకు రోడ్డు కాలనీ చివరి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేసి అక్కడి నుండి వదిలేసారని ఈ రోడ్డు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో పక్కనే రాళ్ల నుండి ప్రయాణం కొనసాగిస్తున్నారని వెంటనే ఈ రోడ్డును దుప్పెల్లి వరకు నూతన రోడ్డు నిర్మాణం చేయాలని అదేవిధంగా గోపరాజు పల్లి గ్రామానికి వచ్చే బీటీ రోడ్డు నుండి దుపెల్లి గ్రామానికి వెళ్లే కిలోమీటర్ లింక్ రోడ్డు బీటీ రోడ్డుగా మార్చాలని అనేక సందర్భాల్లో డిమాండ్ చేసిన ప్రభుత్వ అధికారులు స్థానిక భువనగిరి, ఆలేరు ఎమ్మెల్యేలు రోడ్డును నిర్మాణం చేయలేకపోయారని ఇప్పటికైనా గ్రామంలోని వేములకొండ గోపరాజుపల్లి రోడ్డుతో పాటు, గోపరాజుపల్లి దుప్పెల్లి రోడ్డును బీటీ రోడ్డుగా వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంగపాక బిక్షం,నాయకులుగాజుల మల్లయ్య,సలిగంజి నరసయ్య,రుద్రపల్లి రామలింగం, ఏటెల్లి నరసింహ,కందుల మత్స్యగిరి,సలిగంజి మురళీకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలకు ఎమ్మెల్యే హాజరు



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ రాజాపూర్,లింగాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సోమవారం జరుపుకున్న గృహ ప్రవేశాలకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కన్నాపూర్లో బండి కొమురమ్మ - సదయ్య దంపతులు, రాజాపూర్ గ్రామంలో రెడ్డి వర్ణ జంపయ్య దంపతులు, లింగాపూర్ గ్రామంలో నాగండ్ల సృజన - రాజు దంపతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వారు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశాలు జరుపుకున్న సదరు దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.గారి నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు

**వైకుంఠ రథం అందజేత**

శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ కొంకటి రవి పంచాయతీ కార్యాలయానికి వైకుంఠ రథాన్ని బహూకరించారు. సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వైకుంఠ రథాన్ని ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీకి అందజేశారు. గ్రామస్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సొంత నిధులతో వైకుంఠ రథాన్ని సమకూర్చిన సర్పంచ్ కొంకటిని రవిని ఎమ్మెల్యే ప్రత్యకంగా అభినందించారు. అంతకు ముందు రాజపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం భూమిపూజ చేశారు

**పరామర్శ**

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ బొల్లెద్ల కమలను టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. సోమవారం లింగాపూర్లోని ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించడమే కాకుండా ప్రమాదానికి దారితీసిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, కన్నాపూర్, రాజాపూర్,లింగాపూర్ గ్రామాల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి రాజిరెడ్డి, తాటికొండ సదానందం, తడిసిన నారాయణ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మెట్ పల్లి ఉప సర్పంచ్ గొట్టె మధు, పార్టీ నాయకులు అడెపు అజయ్, ఇసామొద్దీన్, జనగాం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెంచాలి

### - ఎం సిపిఐ(యు) డిమాండ్

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 13)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎం సిపిఐ(యు) పార్టీ మండల కమిటీ నాయకులు ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎం సిపిఐ(యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మాట్లాడుతూ, ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా మిర్చి, పత్తి పంటలు దెబ్బతినడంతో రైతులు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. అయితే మండలంలోని 41 గ్రామాలకు ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటల విస్తీర్ణానికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా, ఒక ఎకరానికి 25 క్వింటాళ్ల మేరకే కొనుగోలు పరిమితం చేయడం, అదీ ఆన్‌లైన్ బుకింగ్ చేసిన రైతులకు మాత్రమే వర్తించడం వల్ల అధిక దిగుబడి సాధించిన రైతులు, పట్టా లేని రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 25



క్వింటాళ్ల పరిమితిని ఎత్తివేసి, రైతులు పండించిన మొత్తం మొక్కజొన్నను కొనుగోలు చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పట్టాలు లేని రైతుల పంటను కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల కార్యదర్శి బందల వీరస్వామి, నాయకులు ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం - డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి

**గజ్వేల్ ఏప్రిల్ 13 (మీడియా టుడే)**



అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 16వ వార్డు అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు, హనుమాన్ స్వామి ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందని అలాగే వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కోసం, కృషి చేస్తామని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, ఎన్నికల వరకు పార్టీలు అని ఎన్నికల అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ ఏం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,నాయకులు సిద్ధి బిక్షపతి,సుఖేందర్ రెడ్డి, గాడి పల్లి శ్రీనివాస్, మతీన్, జంగం రమేష్ , కొండల్ రెడ్డి,పోచయ్య,నాగరాజు నేత, ప్రేమ్ కుమార్, దూబకుంట లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలసత్వర పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

## నేలకొండపల్లి తాసిల్దార్ రాంప్రసాద్



**నేలకొండపల్లి ఏప్రిల్ 13 మీడియా టుడే**

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతగా తీసుకుని,త్వరగా పరిష్కరించాలని నేలకొండపల్లి తహశీల్దార్ రాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యలతో కూడిన రెండు ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి,తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి ఎర్రయ్య. వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో నారాయణఖేడ్ విద్యార్థులకు స్టేట్ 5వ ర్యాంకులు





**నారాయణఖేడ్:**

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణఖేడ్ మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి 5వ ర్యాంకులు సాధించారు.మండల పరిధిలోని సంజీవనరావుపేట గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది కిషన్ కుమార్తె భీమనపల్లి అక్షర ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు 992 మార్కులు సాధించి స్టేట్ 5వ ర్యాంకు దక్కించుకుంది. అలాగే పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వడ్ల రాజయ్య కుమార్తె శ్రీ సంహిత ఎంపీసీ విభాగంలో 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు పొందింది.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, పట్టణవాసులు విద్యార్థులను అభినందించి శాలువాలు కప్పి సన్మానించారు.విద్యార్థులు మాట్లాడుతూ కష్టపడి చదివితే తప్పకుండా ఫలితం దక్కుతుందని తెలిపారు. రాత్రింబవళ్లు శ్రమించి చదివిన ఫలితంగా రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# ఇంటర్ ఫలితాల ఆవేదన

## ఇద్దరు విద్యార్థుల మృతి





నారాయణఖేడ్: ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల నేపథ్యంలో ఇద్దరు విద్యార్థులు మానసిక ఆవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి.మనూరు మండలం ఎన్.జీ హుక్రాన గ్రామానికి చెందిన రమేష్ (17) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఫలితాల్లో అనుత్తీర్ణత రావడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో ఆదివారం పొలానికి వెళ్లిన రమేష్ అక్కడ అనూహ్య ఘటనకు గురయ్యాడు. ఈ విషయం తెలిసినకుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.ఇదే విధంగా నాగల్‌గిద్ద మండలం కారాముంగి గ్రామానికి చెందిన నందిని (17) కూడా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఫలితాల్లో అనుకున్న మార్కులు రాకపోవడంతో ఆమె కూడా మానసికంగా బాధపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సోమవారం ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.ఈ రెండు ఘటనలు తల్లిదండ్రులు, విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పరీక్షల ఫలితాలను జీవితానికి ప్రమాణంగా తీసుకోకుండా, పిల్లలకు మానసిక ధైర్యం కల్పించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# చలి వేంద్రాలతో బాటసారులకు దాహార్తి తీరాలి

## గ్రామసర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల ఏప్రిల్ 13:** చలి వేంద్రాలు బాటసారులకు దాహార్తి నీ తీర్చేందుకు కొడకండ్ల గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలో నీ జీపీ భవనం వద్ద ఎంపిడిఓ నాగ శేషాద్రి సూరి తో కలిసి చలి వేద్రం ను ప్రారంభించారు.ఈ కార్యక్రమశీ లో కార్యదర్శి ఆంజనేయులు ఉపసర్పంచ్ మహమ్మద్ షన్న,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కు వినతిపత్రం అందజేసిన గౌడ్ యూత్ అసోసియేషన్



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 13)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పట్టణ గౌడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌడ కుల సమస్యల పరిష్కారం కోసం, అలాగే సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించాలని కోరుతూ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చంటి స్వామీలను కూడా కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం సర్పంచ్ సునీత కొమ్మాలు, ఉప సర్పంచ్ చంటి స్వామీలను శాలువాలతో సత్కరించారు. గౌడ సమాజానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షులు పానుగంటి రామకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి పానుగంటి అజయ్ కుమార్, కార్యదర్శి కోలా రంజిత్, కోశాధికారి పూజారి సందీప్ పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు సమ్మెట చాణక్య, భీమగాని వేణు, పుల్లూరి భాస్కర్, గౌరవ సలహాదారులు మెరుగు మల్లయ్య, పానుగంటి వీరస్వామి, పొన్నం వెంకన్న, బుర్ర జోగులు, ముంజల సదానందం, గ్రామ పెద్దలు భీరం శ్రీపాల్ రెడ్డి, డా. ఓర్సు రాజేందర్, రసూల్, పేరాల సురేందర్ తదితరులు హాజరయ్యారు.

# యువికా యంగ్ సైంటిస్ట్ 2026 కార్యక్రమానికి ఎంపికైన పత్తి వర్షిత

మర్కుక్ ఏప్రిల్ 13 (మీడియా టుడే)

సిద్ధిపేట జిల్లా, మర్కుక్ మండలం, దామరకుంట ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పత్తి వర్షిత గారు, ప్రతిష్టాత్మకమైన యువికా యంగ్ సైంటిస్ట్ 2026 కార్యక్రమానికి ఎంపిక కావడం పాఠశాలకే కాకుండా మొత్తం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.ఈ మెరిటోరియస్ విద్యార్థిని, వారి గైడ్ టీచర్ శ్రీ వై చిన్న బ్రహ్మయ్య (భౌతికశాస్త్రం) గారి ఆధ్వర్యంలో, గతంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటడమే కాకుండా, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వహించిన Innovation Express పోటీలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. అంతేకాకుండా, GETA నిర్వహించిన జాతీయ స్థాయి Young Scientist పోటీలో కూడా ద్వితీయ స్థానం పొందుతూ నగదు బహుమతిని గెలుచుకుంది.ఈ నేపథ్యంలో యువికా కార్యక్రమానికి ఎంపికైన వర్షితను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఈ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సైన్స్ అధికారి శ్రీ కే శ్రీనివాస్ , మండల విద్యాధికారి శ్రీ వెంకట రాములు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ బాల్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం, ISRO లో జరుగుతున్న పరిశోధనలు, ప్రయోగాలను తెలుసుకోవడం, శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశం ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి దక్కడం ఎంతో ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.ఈ అవకాశం వర్షిత భవిష్యత్తులో శాస్త్రవేత్తగా లేదా ఇంజనీర్‌గా ఎదగడానికి ఒక ముఖ్యమైన మొదటి మెట్టుగా నిలుస్తుందని గౌరవ డీఈఓ గారు తెలిపారు.



# ప్రమాదాల నివారణ మనందరి కర్తవ్యం కావాలి

## "అరైవ్ -అలైవ్" కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 13 :**

రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి కర్తవ్యం కావాలని కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే ,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి కార్యాచరణ లో భాగంగా తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో సోమవారం నిర్వహించిన ఆరైవ్-అలైవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెచ్చుమీరకుండా రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యతమనందరిపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిన ఉదంతాలు అనేకం ఉన్నాయని, ఇందుకు రామకృష్ణ కాలనీకి చెందిన చెన్నాడి చెంద్రారెడ్డి కుటుంబమే ఉదాహరణగా ఆయన చెప్పుకొచ్చారు. చిన్ని నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు కారణమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై తగిన చర్యలను చేపడుతున్నప్పటికీ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయని, వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగం, డ్రైవింగ్ లో నిర్లక్ష్యం,మందుతాగి వాహనాలు నడపడాలు రోడ్డ ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు కూడా తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు మేల్కొని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే పిల్లలకు బైక్ లు ఇవ్వవద్దన్నారు. జాతీయ రహదారిలో ఉన్న రామకృష్ణ కాలనీ నుంచి నిత్యం తాను నియోజవర్గ పర్యటనలు వెళుతుంటానని, పలు ప్రమాదాలను తాను స్వయంగా చూసిన ఉదంతాలు ఉన్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వల్లనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు తమ వారిని పోగొట్టుకొని అనుభవిస్తున్న క్షోభ, వారి వేదనలు విన్నప్పుడల్లా హృదయం ద్రవిస్తుందన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం, అజాగ్రత్తలు పెద్ద ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణే కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు, వాహనదారులకు విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. అంతేకాకుండా అన్ని విభాగాల అధికారులను సమన్వయ పరుస్తామన్నారు. ప్రమాదాల నివారణ చర్యలు మరింత కట్టుదిట్టం చేస్తామన్నారు.కరీంనగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారించే విషయంలో ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. బైకులపై ట్రిపుల్ రైడింగ్ చేయడం, హెల్మెట్ ధరించపోవడం కారణంగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించే విషయంలో జాతీయ రహదారిలో ఉన్న గ్రామాల ప్రజలను జాగృతపరుస్తున్నామన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు సహాయ చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. కళ్ల ముందే ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని, ఘటన జరిగినప్పుడు అక్కడే ఉన్న వ్యక్తులు సెల్ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీస్తుంటారే తప్ప క్షతగాత్రులకు సాయపడకపోవడం అమానవీయమని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల గురించి సమాచారం ఇచ్చిన వారికిగాని, క్షతగాత్రులను ఆస్పత్రులకు తీసుకువెళ్లిన వారిపైగాని ఎలాంటి కేసులుండవని, పోలీసు స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ఇప్పటికైనా అపొహను వీడి రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వారు క్షతగాత్రులకు సహాయ చర్యల్లో పాల్గొనాలని సీపీ కోరారు. అనంతరం సీపీతో కలిసి ఎమ్మెల్యే పలువురు వాహన చోధకులకు హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముందు గ్రామ చౌరస్తాలో ప్రమాద నివారణకు సంబంధించి భద్రతా నియమాలు పాటిస్తామంటూ గ్రామస్తులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రామకృష్ణ కాలనీ గ్రామ సర్పంచ్ గుజ్జ శ్వేత, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్రా, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, నుస్తులాపూర్ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య, పోరండ్ల సర్పంచ్ అసోద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి

## సర్పంచి పాలకి సురేష్

**కోదాడ, ఏప్రిల్ 13 (మీడియా టుడే)-:**

రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం రవాణా దారుల భద్రత రోడ్డు ప్రమాదాల నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ వాజిద్ అలీ పాల్గొని ప్రజల చేత రోడ్డు ప్రమాదాలపై భద్రత కొరకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.రోడ్డుప్రమదాలు జరుగకుండా టు వీలర్ నడిపే వాళ్ళు తలకు హెల్మెంట్ తప్పకుండా ధరించాలని, కారు నడిపేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని చెప్పారు.వాహనం నడిపే వాళ్ళు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.చిన్నపిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగదీష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైస్ సర్పంచి పత్తిపాక రమాదేవి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు, టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదు

**తహసీల్దార్ అనిల్ బాబు,**

**ఫెనాల్టీ లు కటినంగా అమలు ఎస్ఐ చింత రాజు**



**జనగామ జిల్లాకొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ 13:**
మైనర్ లకు ద్విచక్ర , ఇతర వాహనాలను ఇవ్వరాదని కొడకండ్ల తహసీల్దారు అనిల్ బాబు అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలో నీ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సు లో ఆయన స్థానిక ఎస్ఐ రాజు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు మైనర్ బాల బాలికలకు వాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఎస్ఐ రాజు మాట్లాడుతూ రోడ్ భద్రత నియమాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఫెనాల్టీ లు విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో మైనర్ లకు వాహనాలు ఇస్తే నెల రోజులపాటు ఆ వాహనాలను పోలిక్ స్టేషన్ లోనే ఉంచాలని, జరిమానాలు విధించాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నాగశేషాద్రి సూరి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ మహమ్మద్ షన్న,వార్డ్ సభ్యులు స్వప్న,వెంకన్న, కోట రాజు,మార్గశీ వశీశీ , సరోజన, బోధసు పద్మ, వివిధ శాఖల ప్రతినిధులు, తదిత రులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటం

## రైతు నేత మేదరమెట్ల




**చిలుకూరు ఏప్రిల్ 13 (మీడియా టుడే)–:**
దేశానికి వెన్నెముకైనా రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. చిలుకూరు మండలం కొండాపురంలో బుడిగం.రామారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం మూడవ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమములో రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ కె సైదా,దేవరమ్ వెంకటరెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, సిపిఎం మండల కార్యదర్శి రాములు ,కొండాపురం సర్పంచి కత్తి బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరము నూతన రైతు సంఘం మండల అధ్యక్షులుగా ఎగ్గడి లింగయ్య ,కార్యదర్శిగా బుడిగం రామారావు మరో 15 మందితో నూతన కమిటీ ఏర్పడింది. ఏప్రియల్ 19న నిమ్మి కల్ లో జరుగు జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# నేడు విద్యుత్తు సరఫరాల్లో అంతరాయం

**కోదాడ, ఏప్రిల్ 13 (మీడియా టుడే)–:**
కోదాడ అవుట్ డోర్ సబ్ స్టేషన్ నుంచి 11 కెవి కోదాడ టౌన్ 1 ఫీడర్ అత్యవసరంగా లైనుకు తగులుతున్న చెట్లను తొలగించడం మరియు లైన్ మరమ్మతులు కాబట్టి ఉదయం 8 గంటలకు నుంచి 10 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉండును కాబట్టి విద్యుత్ అంతరాయం గోపిరెడ్డినగర్ భవాని నగర్ ఖమ్మం క్రాస్ రోడ్ గుడిబండ రోడ్ విశ్వబ్రాహ్మణ కాలనీ ఏరియా వాళ్లకు విద్యుత్ అంతరాయం ఉంటుంది అని సోమవారం పట్టణ ఏఈ నరసింహ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో అరైవ్ ఆలీవ్ రోడ్డు సేఫ్టీ కార్యక్రమం

**చిలుకూరు ఏప్రిల్ 13 (మీడియా టుడే) –:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపెట్టిన 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంలో అరైవ్ ఆలీవ్ రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా చిలుకూరు పోలీస్ వారు బేతవోలు గ్రామంలో రోడ్డు భద్రత గురించి గ్రామపంచాయతి ఆఫీసు వద్ద మీటింగ్ ఏర్పాటు చెయ్యడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు ఎస్ఐ బి.హనుమాన్ మాట్లాడుతూ రోడ్లపై మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు వారు సీట్ బెల్ట్ ధరించాలని, ప్రతి డ్రైవరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి వాహానానికి ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కొరినారు. ఇట్టి కార్యక్రమంలో బేతవోలు గ్రామ సర్పంచ్ వట్టికుటి నాగయ్య, ఉప సర్పంచ్ ఏడుకొండలు,చిలుకూరు మండల తహశీల్దార్ దృవకుమార్ , పంచాయతీ సెక్రెటరీ రామారావు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు , లారీ డ్రైవరులు, ఆటో డ్రైవరులు, గ్రామ పెద్దలు హాజరైనారు.

# రోడ్డు భద్రత, ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి- మోటారు వెహికల్ ఇన్ స్పెక్టర్ జిలాని**




**కోదాడ, ఏప్రిల్ 13(మీడియా టుడే)–:**
రహదారి నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ జిలానీ అన్నారు. సోమవారం కోదాడలోని పెరికా హాస్టల్‌లో 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన మొదటి గంట 'గోల్డెన్ అవర్'లో బాధితులకు సాయం చేయాలని కోరారు. సాయం చేసే వారికి ప్రభుత్వం 'రాహ్‌వీర్' పథకం కింద నగదు పురస్కారం అందిస్తుందని తెలిపారు. ఏప్రిల్ 18 వరకు సాగే ఈ అవగాహన వారోత్సవాల్లో వాహనదారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం లారీ అసోసియేషన్ అధ్యక్షుడు స్థానిక కౌన్సిలర్ తూనం కృష్ణ మాట్లాడుతూ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతా ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, కరెంటు ఏఈ నరసింహా నాయక్, నాయకుల రహీం, జనార్ధన్, చంద్రశేఖర్ రెడ్డి, సైదులు, వెంకటయ్య, సత్యనారాయణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులచే అనాధలకు వస్త్ర దానం

**మునగాల ఏప్రిల్ 13 (మీడియా టుడే )–:**
మునగాల మండలం మునగాల లోని సాయి గాయత్రి విద్యాలయ విద్యార్థులు తాము దాచుకున్న చిన్న మొత్తాలను మునగాల మండలం లోని ముకుందాపురం వద్ద గల ఇందిరా అనాధాశ్రమంలోని అనాధలకు వృద్ధులకు వికలాంగు లకు మరియు వితంతువులకు సుమారుగా 300 రూపాయల విలువ గల 50 చీరలను కొనుగోలు చేసి తీసుకు వచ్చి ఆశ్రమంలో ఉన్న అందరికీ ఆ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్న వయసులోనే పిల్లలకు సమాజం పట్ల బాధ్యత పెద్దల పట్ల గౌరవం కుటుంబ వ్యవస్థ పై ఒక అవగాహన కల్పించే ఆలోచనతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేసి ఒక వినూత్న కార్యక్రమా న్ని చేపట్టింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన నరసింహపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ గారు మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలను పరిచయం చేయడం కుటుంబ వ్యవస్థ పట్ల సమాజం పట్ల ఒక అవగాహన కల్పించడం అద్భుతంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల యాజమాన్యం మరిన్ని చేపట్టాలని ఆకాంక్షిస్తున్నానని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అర్వపల్లి శంకర్ గారు మాట్లాడుతూ విద్యతోపాటు సమాజం పట్ల బాధ్యత కలిగే విధంగా పెద్దలపట్ల గౌరవం పెరిగే



విధంగా అనేక కార్యక్రమాలను చేపడుతూ ఆటలు పాటలతో పాటు విద్యతో పాటు అనేక అంశాలను విద్యార్థులకు నేర్పడంలో సాయి గాయత్రి విద్యాలయ ముందుంటుందని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేపట్టి పిల్లలను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతామనితెలియజేశారు . భవిష్యత్తులో కూడా ఆశ్రమానికి ఏదైనా అవసరం ఉంటే మా విద్యార్థులు ముందుంటారని తెలియజేశారుఈ కార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి ఉషారాణి గారు ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీమతి ఇందిర గారుఏవో శ్రీ ఆర్ ప్రభాకర్ రెడ్డి గారు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, సురక్షితమైన ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు.
రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు.
కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**రాయికల్–మీడియా టుడే–ఏప్రిల్ 13:**
అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని సర్పంచ్ నల్లాల స్వామి అన్నారు. రాయికల్ మండలం ఆలూరు ఎంపిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉపసర్పంచ్ సల్ల మహేష్ తన ఇద్దరు కుమారులైన స్నేహిత్ రెడ్డి, తన్విష్ రెడ్డిలను 4వ తరగతి,1వ తరగతిలో అడ్మిషన్ తీసుకొని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ అన్ని వసతులు వున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని... ఉపసర్పంచ్




తమ పిల్లలను చేర్చడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్, లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సాయికృష్ణ, రమేష్ రెడ్డి, విద్యాభివృది కమిట్ అధ్యక్ష కార్యదర్శులు చిలుక సంజీవ్, నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, కార్యదర్శి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# బోధించు,సమీకరించు పోరాడు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా.)



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను మననం చేసుకుంటూ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని అనే ప్రాంతంలో రాంజీ సకుపాల్ మరియు బీమా భాయ్ దంపతులకు14వసంతానంగా అంబేద్కర్ జన్మించినారు. అంబేద్కర్ అసలు పేరు భీమ్ రావ్ రాంజీ సక్ పాల్. అంబేద్కర్ అనే పేరు ఆయన స్కూల్ టీచర్ పేరు.ఆయన మహా మేధావి, స్త్రీ దర్శినికుడు దళితొద్దారకుడు రాజనీతజ్ఞుడు ప్రపంచ మానవ హక్కుల నాయకుడు,తత్వవేత్త ప్రముఖ న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త,సామాజికవేత్త, సంఘసంస్కర్త,పాత్రికేయుడు, రచయిత, ప్రొఫెసర్, ప్రభుత్వ ఉద్యోగి,రాజకీయ పార్టీ స్థాపకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజకీయ,సామాజిక, ఆర్థిక ఉద్యమకారుడు,భారత మొదట న్యాయశాఖ మంత్రి, భారతరత్న, “బాబా సాహెబ్” గా ప్రసిద్ధి చెందిన నవభారతనిర్మాత. 11భాషలు,64 డిగ్రీలు,30 మాస్టర్ డిగ్రీలు కలిగి ప్రపంచంలోనే అత్యంత మేధావిగా విశ్వవిఖ్యాతీగా పేరు గడించాడు.అనేక రచనలు చేసిశారు.వందకు పైగా పుస్తకాలు రచించారు ,ఎన్నో ఆర్టికల్స్, వందల కొద్ది ఉపన్యాసాలు ఇచ్చినాడు.1916లో కాస్ట్ ఇన్ ఇండియా1923లో ది ప్రాబ్లం 1936లో ఇన్హిలేషన్ ఆఫ్ క్యాస్ట్ 1939లో ఫెడరేషన్ వర్సెస్ ఫ్రీడం 1940 లో థర్డ్సన్ పాకిస్తాన్ 1943లో రనడే గాంధీ జిన్నా 1945లో ది మినిస్టర్ గాంధీ ఇన్హిలేషన్ ద అంటిస్బుల్స్ 1945లో పాకిస్తాన్ పార్టిషన్ ఆఫ్ ఇండియా 1947లో స్టేట్ అండ్ మైనార్టీస్1948లో యువర్ బి సుద్రాస్ 1948 లో ది అన్టాచ్బుల్స్ 1956లో ది బుద్ధ అండ్ దమ్మ 19 57లో కారాలు మార్ఫ్స్ అండ్ బుద్ధ వంటి రచనలు ప్రముఖమైనవి, వెయిటింగ్ ఫర్ ఏ వీసా లో తన ఆత్మకథ అంబేద్కర్ తన గుండెకు తాకిన గాయాలను రాసుకున్నాడు, పాత్రికేయుడుగా 1920లో ముక్ నాయక్ మూగవారి నాయకుడిగా ఈ పత్రిక స్థాపించినాడు,1927లో బహిష్కృత్ భారత్,1930 జనత వంటి పత్రికలను స్థాపించినాడు, అంటరానితననికి వ్యతిరేకంగా, అస్పృశ్యత ల హక్కుల కోసం ఆలిండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ మరియు ఆలిండియా డిప్రెసెడ్ క్లాస్ కాంగ్రెస్ లాంటి సంస్థలు స్థాపించి దళిత హక్కుల కొరకు పోరాటం చేసినాడు, ప్రజలందరి కోసం ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ను స్థాపించాడు. అంటరానితనానికి వ్యతిరేకంగా, కులవర్గ రహిత సమాజం కోసం నిర్విరామంగా జీవితాంతం పోరాటం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తండ్రి బ్రిటీష్ భారతీయ సైన్యంలో సుబేదారిగా ఉద్యోగం చేస్తూ ఉద్యోగరీత్యా మహారాష్ట్ర లోనే రత్నగిరి జిల్లా అంబవ గ్రామంలో స్థిరపడ్డారు.అక్కడే అంబేద్కర్ బాల్యం విద్యాభ్యాసం కొనసాగింది. భారతదేశంలో వేల ఏండ్లుగా కొనసాగుతున్న అరాచక వర్ణవ్యవస్థ, కుల వివక్షత, మూఢనమ్మకాలు, మహిళల అంచివేత అనేక రకాలుగా వాదించబడుతున్న దళితులు బహుజనులు హక్కుల కోసం తండ్రి రాంజీ సక్ పాల్, ఆయన స్నేహితుడు వాలంగీకర్ లాంటివారు మహాత్మ జ్యోతిరావు పూలే ఉద్యమాల ప్రభావంతో అస్పృశ్య నివారణ, ఉద్యమాల ప్రభావం సహజంగానే అంబేద్కర్ పై పడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ విద్యా వ్యాసంలో అస్పృశ్యతను చవిచూశాడు, తోటి విద్యార్థులతో సమానంగా కాకుండా తరగతి గది బయట ఒక గోనేపట్ట వేసుకొని టీచర్ చెప్పే పాఠాలు వినవలసిన పరిస్థితి, ఒకరోజు వారి టీచరు తరగతి గదిలోనే పిల్లలకు ఒక లెక్క చేయమని అడిగినప్పుడు ఏ విద్యార్థి ముందుకు రాలేకపోయాడు, అప్పుడు బాల అంబేద్కర్ ఆ లెక్క నేను చేస్తాను అని ఆ మాస్టారుకు చెప్పాడు, నా లెక్క చేయుచుటకు తరగతి గదిలోనే బ్లాక్ బోర్డు దగ్గరికి వెళ్లే క్రమంలో ఆ తరగతి గదిలోనే పిల్లలందరూ గగ్గోలు పెడుతూ పెద్దగా అరుపులు కేకలు వేశారు అలా ఎందుకు చేశారు అని ఆ టీచరు వారిని ప్రశ్నించినాడు అందుకు బదులుగా ఆ విద్యార్థులు బ్లాక్ బోర్డు వెనక మా లంచ్ బాక్సులు ఉన్నందున ఒక అంటరాని కులానికి చెందిన అంబేద్కర్ అట్టి బాక్సులకు తాకిన యెడల మా భోజనాలు మైల పడతాయి అని వారు సమాధానం ఇచ్చారు , ఒక అస్పృశ్యత పిల్లవాడు ఆ బోర్డు ఎలా ముట్టుకుంటాడు అని నివారించినారు కానీ ఆరోజు ఆ తరగతి గదిలోనే ధనిక కులాల పిల్లలకు తెలియనిది ఏంటంటే ఆ తరగతి గదిలో టీచర్ చెప్పిన లెక్కనే కాదు నవ భారతదేశానికి తలరాతను మార్చే భారత రాజ్యాంగ రూపకర్త అవుతాడని.పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న నానుడి చందంగా అంబేద్కర్ బాల్యంలో స్కూల్లో అంటరానితనమును కనీసం నీళ్లు కూడా స్వతగా తాగలేని పరిస్థితి స్కూల్ అటెండర్ ఎత్తిపోస్తే దోషడుతో దాహం తీర్చుకునేవాడు,కొన్ని సందర్భాలలో నో ప్యూన్ నో వాటర్ అని అంబేద్కర్ వ్రాసుకున్నాడు.ఒకరోజు అంబేద్కర్ తన అన్న ఆనందరావు ఊరికి వెళుతూ దారిలో దాహం వేసి గ్రామంలోని ఊరి బావి దగ్గరికి వెళ్లి మంచినీళు అడగగా మీరు అంటరాని కులానికి చెందిన వారని అక్కడే ఉన్న ధనిక వర్గానికి చెందిన స్త్రీలు మురికిగుంటలో నీళ్లు తాగమని చెప్పినారు, కనీసం చిన్నపిల్లలు అని కూడా చూడలేదు, వారిని తీవ్రంగా తిట్టి కొట్టిపంపించినారు, అదేవిధంగా వారి నాన్నగారి దగ్గరకు ఊరు వెళుటకు బాడుగకు ఎడ్ల బండిని కిరాయికి మాట్లాడుకొని వెళుతున్న క్రమంలో అంబేద్కర్ మరియు ఆయన అన్న ఆనందరావు లు మహర్ కులమునకు చెందిన వారిని తెలిసి వారిని చెడుతూ బండిని వారిని నడుపుకోమని తను పక్కన నడుచుకుంటూ వస్తానని చెప్పాడు,ఇలాంటి సంఘటనకు అంబేద్కర్ మనసు తీవ్రంగా గాయపడి నేర్చుకుంటూ ఇంటికి వెళ్లిన అంబేద్కర్ వారి అమ్మగారిని, అమ్మ మనం గుడికి వెళ్దాం అని అడిగాడు ఎందుకు అని అమ్మ అడగగా మనల్ని ఎందుకు అందరితో సమానంగా ఈ సమాజం చూడటం లేదు, ఎందుకు మనల్ని అంటరాని వారిగా చూస్తున్నారు అని దేవుడి ని అడుగుతానని చెప్పాడు, కానీ అంబేద్కర్ గారి అమ్మ మనం గుడికి వెళ్ళకూడదు అని చెప్పింది ఎందుకంటే దేవుడు గుడిలోకి కూడా ప్రవేశం లేదు కాబట్టి అని చెప్పింది. ఇలా అడుగడుగునా ఆకలినీ, అంటరానితనాన్ని అధిగమించిన అంబేద్కర్ అక్షరాలను ఆయుధంగా మలుచుకున్నాడు.బాల్యంలో ఎడ్ల బండి వారు చూపిన అస్పృశ్యత నుండి బరోడా మహారాజు ప్రభుత్వంలో ఉద్యోగిగా అటెండర్ స్థాయి వారు చూపించిన అస్పృశ్యత అవమానాలను ఎన్నో భరించాడు,బరోడా మహారాజు సంస్థానంలో పనిచేస్తున్న క్రమంలో తను కిరాయి ఇల్లు దొరకక ఎన్నో కష్టాలు పడ్డాడు, చివరికి ఒక పార్సి సత్రంలో తన కులాన్ని దాచి ఒక పార్సి వేస్ట్ మెటీరియల్ వేసిన ఒక చిన్న గదిలో కిరాయికి దొరికింది. కానీ అక్కడి సత్రం వారు అంబేద్కర్ పార్సి కులస్తుడు కాదు అని తెలుసుకొని, అంటరానిక్ కులస్తుడు అని అందరూ కలిసి కర్రలు తీసుకొని అంబేద్కర్ను తిడుతూ కిరాయికి ఉన్న గదిని ఎటువంటి గడువు ఇవ్వకుండా ఉన్నపలంగా సామాన్లతోటి బయటికి గెంటి వేశారు, అప్పుడు అంబేద్కర్ స్నేహితులు కూడా తన అంటరాని కులం కారణంగా ఎవరు ఇంటి దగ్గరకు రానివ్వలేదు,చివరకు ఒక పార్కులో కూర్చొని కొలంబియా లాంటి విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించి ఎంతోమంది ప్రముఖ గురువుల చేత ప్రశంసలు పొంది, చివరకు భారతదేశంలో ఒక చిన్న బంట్రోతు దగ్గర కూడా తనకు విలువ లేదని కుమిలి కుమిలి ఏడ్చినాడు.అయినా మొక్కవోని ధైర్యంతో భారత సమాజం నుండి అవమానాలను భరిస్తూ అస్పృశ్యత అంటరానితనం పేదరికం అధికమించి విద్యను సోపానాలుగా చేసుకొని ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు, 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ భాగస్వామ్యంలో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన “ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్” లో అంబేద్కర్ మొదటి స్థానం దక్కించుకున్నాడు. 1907లో అంబేద్కర్ మెట్రిక్యులేషన్ పాసైన సందర్భంగా ఒక అంటరాని కులం నుండి ఆ రోజులలో మెట్రిక్యులేషన్ పాస్ కావడం గొప్ప సంఘటనగా భావించి, బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమ నాయకుడు ఎస్.కె బోలే అధ్యక్షతన అంబేద్కర్ ను అభినందించుటకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినారు. అంబేద్కర్ తండ్రి ఆర్థిక స్థోమత కారణంగా పై చదువులు చదువుట కొరకు శివరాం జాన్సా కాంబ్లే సహకారంతో బరోడా మహారాజు శ్రీ షాయోజీరావు గైక్వాడ్ నుండి నెలకు 25 రూపాయల స్కాలర్షిప్ సహాయంతో 1912లో అంబేద్కర్ బొంబాయి యూనివర్సిటీలోని విద్యను పూర్తి చేసి. ఉన్నత చదువుల కోసం అమెరికాలోనే కొలంబియా యూనివర్సిటీకి వెళ్లి 1913లో ఎంఏ పూర్తి చేసినాడు, అమెరికా వెళ్లేటప్పటికీ 15 ఏళ్ల అంబేద్కర్ కి 9 ఏళ్ల రమాబాయికి వివాహం జరిపించినారు.కొలంబియా విశ్వవిద్యాలయం తర్వాత 1916 లో లండన్ లోనే లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చేరి ఎనిమిది సంవత్సరాల కాలంలో పూర్తి చేయాల్సిన కోర్సును కేవలం రెండు సంవత్సరాల మూడు నెలల్లో పూర్తి చేశారు.2017లో బరోడా మహారాజు తో ఒప్పందం కారణంగా ఆయన ప్రభుత్వంలో ఉద్యోగంలో చేరి అక్కడ అవమానాలు భరించలేక తన అవమానాలను బరోడా మహారాజుకు చెప్పుకున్న తాను ఏమి చేయలేమని అని చెప్పినమీదట అక్కడ ఉద్యోగానికి రాజీనామా చేసి బొంబాయిలోనే ట్యూషన్లు, కంపెనీలకు సలహాలు ఇచ్చే ఒక కన్సల్టింగ్ బిజినెస్ మొదలు పెట్టినాడు, కానీ అంబేద్కర్కి ఇక్కడ కూడా అవమానాలు ఎదురైనాయి తన కులం కారణంగా ఎవరు ఆయన దగ్గరకు రావటం మానేశారు.దాంతో చివరకు తన కంపెనీని కూడా మూసి వేశారు. ఈ కులం పేరుతో అవమానాలు ఆయన మనసును కదిలించాయి మన పరిస్థితి ఇంతే అని సరిపెట్టుకోకుండా అంటరానివాడని వెలివేసిన సమాజానికి సమాధానం చెప్పాలిఅనినిర్ణయించుకున్నాడుఅప్పటి బొంబాయి గవర్నర్ సహకారంతో లా కాలేజీలో ప్రొఫెసర్గా ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలుపెట్టాడు.అలా 1927 మార్చి 20న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలోనే మహారాష్ట్రలోనే రాయగడ్ జిల్లా మహాడ్ గ్రామంలో దళితుల మహాసభను ఏర్పాటు ఏర్పాటు చేశారు, ఈ సభకు దేశంలోనే వేల మంది దళితులు హాజరైనారు.అ సభలో అంటరానితనానికి, వర్ణ వ్యవస్థకు కారణమైన మనసు మృతిని దహనం చేసినాడు, మంటల్లో వేసి కాల్చి బూడిద చేశాడు, అక్కడ సభ నుండి మహాడు ప్రాంతంలోని చావదార్ చెరువు నందు అగ్రవర్ణ వారు నిమ్మ జాతుల వారిని చెరువులో నీటిని తాగితే చంపుతామని బెదిరించినందుకు, ఆ వివక్షతకు వ్యతిరేకంగా దళితులకు మంచినీటి అక్కు కొరకు “మహత్ సత్యాగ్రహం” పేరుతో పోరాటం చేసి వేలమంది దళితులతో కలిసి చెరువులోకి దిగి దోషడితో చెరువులోనే నీటిని స్వయంగా తీసుకొని తాగినాడు, ఈ పోరాటంతో దేశవ్యాప్తంగా అంబేద్కర్ పేరు మారి మోగిపోయింది. కొల్లాపూర్ మహారాజు సాహు మహారాజ్ అస్పృశ్యత అంటరానితనాన్ని నివారించేందుకు కృషి చేస్తున్నాడని తెలిసి ఆయన సహకారంతో మూగవాళ్ళకి నాయకుడని పేరుతో “మూక్ నాయక్” అనే పత్రికను స్థాపించినాడు.దళితుల హక్కుల కొరకు బహిష్కృత్ భారత్, జనత, ప్రబుద్ధ భారత్ అనే పత్రికలను నడిపినాడు, దళితులను బడులు గుడిలోకి వెళ్ళటానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించినాడు,1930లో నాసిక్ లో దేవాలయ ప్రవేశం కోసం పోరాడేందుకు నాయకత్వం వహించి మొత్తం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించినాడు. స్వాతంత్ర భారతానికి రాజ్యాంగం ఎలా ఉండాలన్న సూత్రాలను రూపొందించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అఖిలపక్ష సమావేశాన్ని 1928లో ఏర్పాటు చేసింది, ఆ సమావేశం మోతిలాల్ నెహ్రూ అధ్యక్షతన ముసాయిదా రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఒక కమిటీని నియమించింది ఆ కమిటీలో కాంగ్రెస్, ముస్లిం, సిక్కు తదితర మైనార్టీల ప్రతినిధునం ఆహ్వానించింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వం గల దళిత సంఘంతో పాటు దళితులకు సంబంధించిన ఏ సంస్థను వారు పరిగణలోకి తీసుకోలేదు.ఆ కమిటీ తన నివేదికలో ముస్లింలకు రిజర్వేషన్లు సిఫార్సుచేసింది. అస్పృశ్యలకు మాత్రం చేయలేదు ఇది ఉద్దేశపూర్వకంగా దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దళితులకు రక్షణ కావాలని ఆందోళన చేస్తున్న అంబేద్కర్ను కావాలని ఈ కమిటీ దూరం చేసినారు.1928లో సైమన్ కమిషన్ స్వాతంత్ర భారతనికి సంబంధించిన గురించి అధ్యయనం చేయటం కు నియమించిన కమిటీ, కమిషన్ భారతదేశంలోసందర్శించినపుడు కమిషన్ లో ఒక్క భారతీయుడు కూడా లేడు అని ,”సైమన్ గో బ్యాక్” పేరుతో పెద్ద ఉద్యమం జరిగినది, దేశంలోనే కాంగ్రెస్ మరియు వామపక్షలు వివిధ సంస్థలు లిబరల్ ఫెడరేషన్, హిందూ మహాసభ, ముస్లిం లీగ్ అందరూ సైమన్ గో బ్యాక్ ఉద్యమం చేస్తున్న క్రమంలో ఒక్క అంబేద్కర్ మాత్రమే సైమన్ కమిషన్కు వెల్కమ్ చెప్పారు, ఎందుకంటే ఈ దేశంలో ఎన్నో కోట్ల మంది దళితులు అంటరానితనంతో కుల వివక్షతో విద్యకు సమాజానికి దూరంగా ఉన్నారని సామాజిక అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేయాలని వారి సమస్యలను కూడా అధ్యయనం చెయ్యాలని డిమాండ్ చేశారు,దళితులకు సామాజిక సమానత్వం,వారి సమస్యల పట్ల హక్కుల కొరకు ఈ దేశంలో మొదటి ప్రాధాన్యతగా ఎంచుకున్నాడు అంబేద్కర్. అదేవిధంగా1930 నుండి 1932 వరకు లండన్ లోని బ్రిటిష్ ప్రభుత్వం.భారతీయ నాయకులకు మధ్య సమావేశాలు జరిగాయి, భారత రాజ్యాంగ సంస్కరణలు, స్వయం పాలన,గురించి చర్చించడానికి మరియు సైమన్ కమిషన్ నివేదికపై పరిశీలించడానికి ఏర్పాటు చేసిన సమావేశాలు ఈ మూడు సమావేశాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హాజరయ్యారు, బ్రిటిష్ ప్రధాని రాంశే మెక్ డోనాల్డ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది,మొదటి రౌండ్ టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ ప్రతినిధులుగా గాంధీ పాల్గొనలేదు,అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు,అస్పృశ్యత నివారణ, దేవాలయాల లో ప్రవేశం, పోలీసు మిలిటరీలో చేరేందుకు. దళితులకు సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కావాలని ప్రతిపాదనలు చేశారు, బ్రిటిష్ ప్రభుత్వం రాకముందు బ్రిటిష్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఈ దేశంలో దళితుల పరిస్థితులపై ఏ విధమైన ఉపయోగం జరగలేదని అస్పృశ్యత అంటరానితనం వర్ణ వ్యవస్థ అలాగే కొనసాగుతుందని వివరించాడు, మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేద్కర్ డిమాండ్ చేసినటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని 1932 ఆగస్టు 16న బ్రిటిష్ ప్రధాని రామ్సే మెక్ డోనాల్డ్ ప్రకటించిన “కమ్యూనల్ అవార్డు” నందు భారతదేశంలోని ముస్లింలు, సిక్కులు, దళితులు సహా వివిధ మైనార్టీలకు ప్రత్యేక నియోజకవర్గాలు కల్పించింది దీనినే నైట్ డోనాల్డ్ అవార్డు కూడా అంటారు, ఈ అవార్డు ప్రకటించడం వెంటనే పూణేలోనే ఈ యరవాడ జైలులో ఉన్న గాంధీ ముస్లింలకు ఇతర మైనార్టీలకు ప్రత్యేక నియోజకవర్గం అంగీకరించారు గాని దళితులకు మాత్రం ప్రత్యేక నియోజకవర్గాలు ప్రకటించడం పట్ల తీవ్రమైన వ్యతిరేకతను వ్యక్తం చేసినాడు, దళితుల యొక్క ప్రత్యేక నియోజకవర్గం వల్ల భారతదేశంలో హిందువుల చీలికకు దారితీస్తుందని ఇవి భారతదేశంలో అశాంతిని చీలికను తీసుకువస్తుందని ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించినాడు,గాంధీ నిరాహార దీక్షకు దేశంలో అనేక శక్తులు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు అంతా కలిసి దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలనురద్దు చేసుకోవాల్సిందిగా అంబేద్కర్ పై తీవ్రమైన ఒత్తిడిని తీసుకువచ్చారు, ఒకవేళ ఆమరణనిరహార దీక్షలో గాంధీ మరణించినట్లయితే దేశంలో తీవ్రమైన అలజడి జరిగి అది దేశంలో గల దళితులపై దాడులకు కారణమవుతుంది దళితుల పట్ల ఆస్తి నష్టం ప్రాణ నష్టాలు జరుగుతాయని ఒత్తిడి చేసి అంబేద్కర్ అవార్డులో ప్రకటించిన దళితులకు ప్రత్యేక నియోజకవర్గం రద్దు చేసుకునే విధంగా గాంధీకి మరియు అంబేద్కర్ కి మధ్య పూనా ఒడంబడిక చేసుకునేలా ఒప్పందం కుదిరింది, ఈ పూనా యాక్ట్ ఒప్పందం ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు కాకుండా రిజర్వుడు నియోజకవర్గం కేటాయించే విధంగా అంగీకారం కుదిరింది. బ్రిటిష్ వారు 80 స్థానాలకు ప్రత్యేక నియోజకవర్గం కేటాయించగా, అంబేద్కర్ గాంధీజీ మధ్య చర్చల తర్వాత 148 రిజర్వుడు నియోజకవర్గం దళితులకు కేటాయించినారు. ఈ ఒప్పందంపై అంబేద్కర్ దళితుల తరఫున మదన్మోహన్ మాలవ్య హిందువుల తరపున సంతకాలు చేశారు, ఈ పూనా యాక్ట్ పై సంతకం చేస్తున్న క్రమంలో అంబేద్కర్ ఎంతో మనసిఖ క్షోభ అనుభవించాడు. సంతకం నా మరణవాంగ్మూలంపై సంతకం అని అంబేద్కర్ పేర్కొన్నాడు. ఆ తర్వాత ఈ అన్ని సంస్కరణలు కలిపి, బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించి అత్యంత సుదీర్ఘమైన చట్టం 1935 ప్రభుత్వ చట్టం తీసుకువచ్చినారు, ఇది భారతదేశంలో రాష్ట్ర స్వయం ప్రతిపత్తిని ప్రవేశపెట్టి కేంద్రంలో బంధ పాలన ఏర్పాటు చేసింది ఈ చట్టం అఖిలభారత సమైక్ ఏర్పాటుకు బాటలు వేసింది ప్రస్తుత భారత రాజ్యాంగానికి ప్రధానమూల ఆధారంగానిలిచింది1 935లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి తీవ్రమైన అనారోగ్యంతో మరణించినారు, ఆమె మరణం అంబేద్కర్ను ఎంతగానో కుంగతీసింది అయినా ఈ దేశ ప్రజలపై గల ప్రేమ ఆయనను బ్రతికించింది, ఆ తరువాత ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్, ఆల్ ఇండియా డిప్రెషన్ క్లాస్ కాంగ్రెస్ లాంటి సంస్థలు స్థాపించి దళిత హక్కుల కొరకు పోరాటం చేస్తూ రాజకీయంగా అందరికోసం ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించి ఎన్నికల్లో పాల్గొన్నాడు, అంబేద్కర్ ఏనాడు సంపద కోసమో,అధికారం కోసం పోరాటం చేయలేదని చెప్పాలి, దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి హక్కుల కోసం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రత్వం కోసం పనిచేశారు, బోధించు సమీకరించు పోరాడు అనే సిద్ధాంతం తో కుల మత వర్గా లింగ బేధాలు లేని సమ సమాజం కోసం కృషి చేసినాడు. 1947ఆగస్టు15స్వాతంత్రానంతరం భారత రాజ్యాంగ రచన కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, కమిటీలో మొత్తం ఏడుగురు సభ్యులు ఉన్నారు కానీ వివిధ కారణాలతోటి నాలుగురు సభ్యులు రాజ్యాంగ రచన సమయంలో వారి సమయం కేటాయించ లేకపోవడం వలన ఆ బాధ్యత మొత్తం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీదనే పడ్డది, ఆయన రాత్రి పగలు అని తేడా లేకుండా నిరంతరం శ్రమిస్తూ రాజ్యాంగ రచనలో పడి అనారోగ్యం పాలైనారు. అనారోగ్యం వలన ఆయనను వైద్యుల పర్యవేక్షణలో ఉంచినారు అక్కడ ఆస్పటల్ డాక్టర్ శారద కబీర్ అనే బ్రాహ్మణ కులానికి చెందిన డాక్టర్ అంబేద్కర్ బాగోగులు చూసుకునేవారు,అంబేద్కర్ ఆరోగ్యం కుదుటపడిన తర్వాత ఆయన 56 యాట1948లో అంబేద్కర్ శారద కబీర్ నీ రెండవ వివాహం చేసుకున్నారు. ప్రపంచంలోనే 100కు పైగా దేశాలలో గల రాజ్యాంగాలను అధ్యయనం చేస్తూ రాజ్యా రాజ్యాంగం యొక్క మౌలిక విషయాలను క్రోడీకరించి భిన్న జాతులు విన్నర్ మతాలు భిన్న సంస్కృతులు భిన్న ప్రాంతాలు గల భారతదేశంలో అతిపెద్ద బలమైన రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల11 నెలల 18 రోజులలో పూర్తి చేసి రాజ్యాంగ పరిషత్ కు1948 ఫిబ్రవరి 21న తొలి డ్రాఫ్ట్ ను సమర్పించినాడు, అతి గొప్ప రాజ్యాంగాన్ని అనేక చర్చలు సవరణల అనంతరం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించి,1950 జనవరి 26 నుండి సర్వసత్తాక సర్వభామ సోషలిస్ట్ లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావడం జరిగింది. ఈ విధంగా ఒక గొప్ప మహత్తర కార్యక్రమాన్ని ప్రపంచంలో ఎవరికి తీసుకొని విధంగా వజ్రాయుధం లాంటి రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అంకితం చేశారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయనకు ఈ దేశ ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారు. “హిందూ కోడ్ బిల్లు” 1950 సెప్టెంబర్ 17న హిందూ కోడ్ బిల్ అనేది భారతీయ హిందూ సమాజంలో ముఖ్యంగా మహిళలకు ఆస్తి వివాహం విడాకులు మరియు దత్తత హక్కులలో సమానత్వం కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన ఒక విప్లవాత్మకమైన చట్టపరమైన సంస్కరణ ఇది ఆనాటి కాంగ్రెస్ సాంప్రదాయక పితృస్వామ్య విలువలు గల నాయకులు, ఈ బిల్లు నియమాలను సవాల్ చేస్తూ స్త్రీలకు పురుషులతో సమాన హక్కులను కల్పించాలని ప్రతిపాదించిన అంశాలను ఈ బిల్లు ఆమోదం అందకుండా చేయటంతో తీవ్ర నిరాశకు గురైన అంబేద్కర్ 1951 లో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు, ఈ రాజీనామా సందర్భంగా హిందూ కోడ్ బిల్లు ఆమోదం పొందకుండా చేసిన సాంప్రదాయ సనాతన కాంగ్రెస్ నాయకులను మతవాదుల పైన ఆరోపణలు చేసిన కారణంగా కొన్ని మార్పులతో ఈ బిల్లు 1955- 58 కాలంలో నెహ్రూ మద్దతుతో హిందూ వివాహ చట్టం. హిందూ వాట్సప్లో చట్టం మొదలైన వాటిగా చట్టరూపం దాల్చింది ఇది భారతీయ సనాతన పురుషాధిక్యత సమాజంలో అంబేద్కర్ మహిళలకు అందించిన ఒక గొప్ప వరముల చెప్పవచ్చు.సమాజంలో అన్ని వర్గాలకు సర్వసత్తాక సర్వమైకారం ఉండాలని స్త్రీలకు సమాన అవకాశాలు పురుషులతోపాటు సమానంగా ఉండాలని ఆకాంక్షించిన వారిలో అగ్రగాన్యుడు అంబేద్కర్, మహిళల అభ్యున్నతి కోసం హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు స్త్రీ పురుషుడికి బానిసకాదు, భర్తకు ఉండే అన్ని హక్కులు స్త్రీకి కూడా సమానంగా ఉంటాయని ఆయన చెప్పారు, ఒక దేశ సమాజంలోని అభివృద్ధి సమాజంలోనే మహిళల అభివృద్ధితో బేరీజు వేసుకొని చూడాలి అంటాడు అంబేద్కర్. 1935 అక్టోబర్ 13న హిందూ మతాన్ని విడనాడాలని ప్రకటన చేసిన విధంగా తాను దురదృష్టవశాత్తు హిందువుగా జన్మించినప్పటికీ హిందువుగా తాను మరణిం చదల్చుకోలేదని, ప్రపంచంలోనే అన్ని మతాలను 21 సంవత్సరాలు అధ్యయనం చేసినాడు, ఇస్లాం క్రైస్తవ సిక్కు మతాలలో చేరవలసిందిగా తనకు వచ్చిన ఆహ్వానాలను ఆయన తిరస్కరించి బౌద్ధ మతం సమాజంలో సమానత్వాన్ని పెంపొందిస్తుందని అది సమ సమాజం వైపు అడుగులు వేస్తుందని ఎటువంటి అసమానతలకు తావు ఇవ్వదని భౌతికమైన విషయాలపై ఆధారపడి సమానత్వంతో ప్రజలను పునర్నిర్మించగలదని భావించి “అది కమ్యూని జానికి జవాబుదారీగా ఉండగలదని అంబేద్కర్ అన్నాడు” 1956 అక్టోబర్ 14 న నాగపూర్ లో బౌద్ధ ధర్మ దీక్ష సదస్సులో సుమారు 5 లక్షల మంది అనుచరులతో 22 ప్రతిజ్ఞలతో బౌద్ధ ఆచారాన్ని స్వీకరించినాడు హిందువుగా పుట్టిన అంబేద్కర్ బౌదునిగా మరణించినాడు.ఈ చారిత్రక ఘట్టం భారతదేశంలో బుద్ధుని తర్వాత ఉద్యమానికి పునర్జీవనానికి పునాది వేసింది. నాగపూర్ లోనే దీక్ష భూములు మహస్తవీర్ చంద్రమణి నుండి అంబేద్కర్ బౌద్ధ దీక్ష స్వీకరించినాడు, బౌద్ధమతం ప్రస్తుతం భారతదేశంలోనే కాదు,చైనా, జపాన్, వియత్నం, థాయిలాండ్, సౌత్ కొరియా, నార్త్ కొరియా, శ్రీలంక, ఇండోనేషియా, కంబోడియా, డిబేట్, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, మలేషియా, భూటాన్, రష్యా, మరియు మంగోలియా తదితర దేశాలలో ఇప్పటికీ సజీవంగా కొనసాగుతుంది. బౌద్ధ, జైన మతాలతో కలిసి 1956 డిసెంబర్ 6న జరగవలసిన సభ కానీ ఆ రోజే అంబేద్కర్ అనారోగ్యంతో కన్నుమూశారు. ఒక గొప్ప యోధుడు, ఒక యుగ పురుషుడు భౌతికంగా ఈ సమాజం నుంచి దూరమైనాడు. కానీ ఒక సందర్భంలో నేను నా జీవిత లక్ష్యాలను నెరవేర్చుకోలేకపోయాను, నా ప్రజలని పాలకవర్గంగా చూడాలని అనుకున్నాను, వాళ్లు ఇతర ధనిక కులాల ప్రజలతో సమాన ప్రాతిపదికన రాజకీయ అధికారాన్ని పంచుకోవాలని అనుకున్నాను .నేనేదైతే సాధించగలిగానో.దాన్ని కొందరు విద్యఅధికులు మాత్రమే అనుభవించగలిగారు,వాళ్లు తమ సంపద కోసం, అధికారం కోసం మోసపూరితమైన ఆచరణ ద్వారా ఉత్త పనికిమాలిన సరుకని రుజువు చేసుకున్నారు. వాళ్లకి తమ అణగారిన సోదరుల పట్ల ఎటువంటి సానుభూతి లేదు, వాళ్లు నా అంచనాలను మించిపోయారు ,వాళ్లు తమ కోసమే బతుకుతారు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం వారి కుటుంబం కోసమే బ్రతుకుతారు. అంటరాని వర్గాల నుంచి ఎదిగిన వారు సామాజిక కార్యక్రమం చేసేందుకు ముందుకు రాకుండా వినాశకరమైన పందాలు సాగిపోతున్నారు అని బాధపడుతూ ఇప్పుడు నా దృష్టి నిరక్షరాశులయిన గ్రామీణ రాహుల్యంవైపుమళ్ళిం చాలనుకుంటున్నాను, వాళ్లుఇంకా కష్టాల కడలిలోనే ఉన్నారు, వారి ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితి ఏమీ మారలేదు అని ఆయన ప్రకటించారు.ఇలా ఎన్నో అవమానాలు త్యాగాలు గాయాలతో ఐదు సంవత్సరాల వయసులో అమ్మని 22 సంవత్సరాల వయసులో నాన్నని పోగొట్టుకున్న అంబేద్కర్ బోధి ధైర్యంతో, చెక్కుచెదరని విశ్వాసంతో సమాజంలో ఉన్న అంటరానితనం, అస్పృశ్యత, వర్ణ వివక్ష, కుల వివక్ష మొదలగు రుగ్మతలను నిర్మూలించాలని అందుకు విద్య ఒకటే సాధనం అనుకున్నాడు, సాధించాడు, అంబేద్కర్ విశ్వ అంచులకు తాకిన భారతీయుని కీర్తి, ఖండాలకు విస్తరించిన ఆయన ప్రతిభ. స్కాలర్ ఇన్ ద వరల్డ్, కింగ్ ఆఫ్ ది నాలెడ్జ్ గా ప్రసిద్ధి చెందినవాడు, ఆయన లాంగ్ లైఫ్ కాదు గ్రేట్ లైఫ్ కావాలని ఉపదేశించాడు , భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈనాడు అంబేద్కర్.కీర్తించబడుతున్నాడు, ప్రపంచంలో ఎవరికీ లేని విగ్రహాలు అంబేద్కర్ కు కలవు, ఐక్యరాజ్యసమితి 2016, 2017, 2018 సంవత్సరాలలో అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారు, అంబేద్కర్ జయంతిని సమానత్వ దినోత్సవం గా, జ్ఞాన దినోత్సవంగాజరుపుకుంటున్నారు, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని సమతా దినోత్సవం, జ్ఞాన దినోత్సవం, భీమ్ జయంతి, జ్ఞాపక దినోత్సవం, సామాజిక చైతన్య దినం, విద్యాస్ఫూర్తి దినముగా జరుపుకుంటున్నారు, భారత ప్రభుత్వం 2017 నుండి అధికారికంగా ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినారు, కెనడాలో కొలంబియా బ్రిటిష్ ప్రావిన్స్ లో అంబేద్కర్ జయంతిని ఈక్వాలిటీ డే గా, భార్గవి నగర్ కౌన్సిల్ సమానత్వ దినోత్సవం గా, అమెరికా యు.ఎస్.ఎ కొలరాడు రాష్ట్రం ఈక్వాలిటీ డే గా, యునైటెడ్ నేషన్స్ ఆయన నివసించిన హౌస్ ని స్మాల్ గా చిహ్నంగా మార్చారు, బోధిసత్తుడిగా 1954 నేపాల్ లో కాట్మండు జరిగిన జగతి బౌద్ధ కౌన్సిల్లో బౌద్ధ బిక్షువులు బిరుదు ఇచ్చారు, 1990లో హంగేరీ కి చెందిన రోమన్ ప్రజల పరిస్థితి భారతదేశంలో అణగారిన ప్రజల పరిస్థితిని పోల్చుకొని కొన్ని లక్షల మందిబౌద్ధమతం స్వీకరించినారు. కొలంబియా యూనివర్సిటీ 1952లో హానరోరి డాక్టర్ ఆఫ్ లాస్ గా అంబేద్కర్ కు డిగ్రీ ని ఇచ్చింది. లండన్ లో అంబేద్కర్ చదువుకున్న ఇంటిని శిక్ష భూమిగా, భారత ప్రభుత్వం పంచ్ తీర్థ స్వార్క కేంద్రంగా అభివృద్ధి చేసింది, ప్రపంచంలో అత్యంత ప్రసిద్ధి చెందిన మేధావులలో ఒకరిగా మరియు అత్యంత ప్రతిభావంతమైన వ్యక్తిగా గుర్తించింది, అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేశారు ఇది ఆయన ప్రపంచ గుర్తింపును ప్రతిబింబిస్తుంది, అంబేద్కర్ జన్మించిన మావు ప్రదేశాన్ని జన్మభూమిగా, లండన్ లో అంబేద్కర్ విద్యను అభ్యసించిన ఇల్లును జ్ఞానానికి నిదర్శనంగా శిక్ష భూమి అని, నాగపూర్ మహారాష్ట్ర బౌద్ధ మతం స్వీకరించిన ప్రదేశాన్ని దీక్ష భూమిగా, భౌతికంగా మరణించిన ఢిల్లీ ప్రాంతాన్ని మహా పని నిర్వహణ భూమి గా, అంబేద్కర్ అంత్యక్రియలు జరిగిన ప్రదేశం ముంబైని చైత్య భూమిగా ప్రకటించినారు, భారత ప్రభుత్వం అంబేద్కర్ మరణాంతరం1 990 నా భారతరత్న అవార్డును అంబేద్కర్కు ప్రసాదించింది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సచివాలయానికి అంబేద్కర్ తో నిర్మించింది,125 అడుగులఎత్తు గల అంబేద్కర్ కాంస్య విగ్రహం 2023 ఏప్రిల్ 14న 132వ జయంతి సందర్భంగా 50 వేల మంది జనాభా గల సభ లో స్మృతిమనంలో ఏర్పాటు చేసింది. రాజ్యాంగ నిర్మాతగా చరిత్ర ఉన్నంతకాలం అంబేద్కర్ ప్రజల మధ్య జీవిస్తూనే ఉంటాడు. అంటరానితనంపై తను రగిలించిన సమరశంకం ఇంకా ఆగ్రహ జ్వాలలం రగిలిస్తూనే ఉంటుంది, రైతులు మహిళలు కార్మికులు రైతులు హక్కుల కోసం అలుపెరగని పోరాటం కొనసాగుతూనే ఉంది, అంబేద్కర్ ఆశించిన సమాజం ఇంకా నిర్మించబడలేదు, మాదిగ సమానత్వం లేనప్పుడు స్వేచ్ఛకు అర్థం లేదు అని సమానత్వం అంటే సమాన విలువలతో సమాన గౌరవంతో సమాన అవకాశాలతో జన సమూహం కలిసి సమాజంలో జీవించటమే సమాజంలోని అన్ని సమస్యలకు పరిష్కారం అని భావించినాడు, అంబేద్కర్ సాధించిన రాజ్యాంగ విలువలకు నాయకులు, పాలకులు తుట్లు పొడుస్తున్నారు, ఆయన సాధించిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును అపవిత్రం చేస్తున్నారు, ప్రైవేటైజేషన్ లేబర్లైజేషన్ గ్లోబలైజేషన్ లో భాగంగా దేశంలో అనేక మార్పులు చోటు చేసుకున్నప్పటికీ ప్రజల జీవన ప్రమాణాలలో తగిన పురోగతి సాధించలేకపోయామని చెప్పవచ్చు, దేశ సంపద కొద్ది మంది చేతులు కేంద్రీకృతం కావడం సమాజానికి మంచిది కాదని ఆయన విశ్వసించినారు, రోజురోజుకు దేశంలో ప్రజల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయి, అంబేద్కర్ దేశంలో గల భూమి, ప్రధాన మౌలిక పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ఆశించినాడు, ప్రస్తుతం దానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు దార దత్తం చేస్తున్నారు పాలకులు, ప్రాథమిక మౌలికమైన ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేత దిశగా కొనసాగుతున్నాయి, కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారు, రాష్ట్రంలో 83 ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్నవి 67 మాత్రమే అని 2026 కాగనివేదికలో తెలిపింది. ప్రపంచ అసమానత నివేదిక 2026 ప్రకారం భారత్లో తీవ్రమైన అసమానతలు ఉన్నాయని జాతి ఆదాయంలో 10 శాతం సంపన్నులు 58% వాటాన్ని కలిగి ఉండగా, దిగువ 50% జనాభాకు కేవలం పదిహేను శాతం మాత్రమే వాటాను అందుతుందని తెలిపింది. పారిస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లోనే వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ ల్యాబ్ ఈ నివేదికను విడుదల చేసింది. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో కూడా కుల అసమానతలు చూపించినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి, ప్రపంచంలో ఆనందంగా ఉన్న 186 దేశాలలో ప్రస్తుతం 116 స్థానంలో భారతదేశం ఉన్నది, ప్రజలపై కార్పోరేట్ దోపిడీ విపరీతంగా పెరిగిపోయింది, ధనికులు మరింత ధనికులుగా, పేదవారు మరింత పేదవారుగా అసమానతలతో భారతం కొనసాగుతుంది, పెట్టుబడిదారులు బ్యాంకులను కొల్లగొట్టి పక్క దేశాలకు పారిపోతున్నారు, దేశంలోపల మతోన్మాదం, టెర్రరిజం, మూఢనమ్మకాలు, కల్తీ ఆహారం, డ్రగ్స్, మత్తు పానీయాలు, నార్కోటిక్స్, సోషల్ మీడియా వ్యసనాలు, పోర్న్ వెబ్సైట్లు, అవినీతి, నిరుద్యోగం అరికట్టవలసిన బాధ్యత పాలకులపై ఉంది, 2024 ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం మన దేశంలో అవినీతి ప్రపంచంలోనే 180 దేశాలలో మన దేశం 97 వ స్థానంలో నిలిచింది, అమెరికన్ సామ్రాజ్యవాదం దేశంపై రోజురోజుకు పెరిగిపోతుంది, ఇప్పటికైనా భారత రాజ్యాంగ విలువలను ఆశయాలను పాలకులు గుర్తించి, దళితుల పట్ల కొనసాగుతున్న వివక్షతను, ఆదివాసుల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నది, ఐఐటీలో విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థుల పట్ల కుల వివక్షత కొనసాగుతూనే ఉంది, అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి పూల మాలలు వేసి ఉత్సవాలు చేస్తున్నారే గాని అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ విలువలు నెరవేర్చలేక పోతున్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని చట్టసభల్లోప్రవేశపెడుతున్నప్పుడు తన ఉపన్యాసంలో రాజ్యాంగ విలువలను రాజ్యాంగ స్ఫూర్తిని పాలకులు విస్మరించిన రోజున దేశంలోనే ప్రజలే ఈ రాజ్యాంగాన్ని చిదిమి వేస్తారు అని హెచ్చరిక చేశారు, స్వాతంత్ర ఉద్యమ వీరుల రాతి విగ్రహాలను నిర్మిస్తూ, వారి ఆశయాలను విలువలను రాళ్లతో కొడుతున్నారని చెప్పుటకు ఎటువంటి సందేహం అవసరం లేదు, ఇప్పటికైనా పాలకులు దేశం మొత్తంలో గల అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాల అర్థం ఆర్థిక రాజకీయ సామాజిక స్వేచ్ఛ సమానత్వంలో అందిస్తూ, ప్రజల చేత, ప్రజల కొరకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు ద్వారా చట్టసభలకు ఎన్నికైన ప్రతినిధులు రాజ్యాంగ నియమనిబంధంలో విలువలకు కట్టుబడి పరిపాలన కొనసాగించడం ద్వారా అంబేద్కర్ ఆశించినసమ సమాజం నిర్మాణం అవుతుంది అప్పుడే అంబేద్కర్ కి,మనం అర్పించే నిజమైన నివాళి, లేనియెడల దేశంలో అశాంతి, నిరుద్యోగం తాండవిస్తూ, ప్రజలు, ప్రజాసామికవాదులు బుద్ధి జీవులు రైతులు కార్మికులు దళితులు బహుజనులు విద్యార్థి యువత అంతా ఏకమై నిరంతరం పోరాటాల చేస్తూ, అశాంతి భారతంగా మారుటకు పాలకులే బాధ్యత వహించవలసి ఉంటుంది.

(బైరం ప్రసాదరావు ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ నేలకొండపల్లి )

# గూడూరు గ్రామస్తుల సహకారంతో తప్పిపోయిన చిన్నారులు సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు

**మానవత్వం చాటుకున్న వార్డు సభ్యులు మీసాల స్వప్న సదానందం జర్నలిస్ట్ మైలారం సుబ్రహ్మణ్యం**



**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి,ఏప్రిల్ 13:**
మానవత్వం ఇంకా జీవించి ఉందని నిరూపించిన ఘటన గూడూరు గ్రామంలో చోటుచేసుకుంది పరిసర ప్రాంతంలో తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను గమనించిన స్థానిక గ్రామస్తులు చాకచక్యంగా వ్యవహరించి వారి తల్లిదండ్రులను గుర్తించి సురక్షితంగా అప్పగించారువివరాల్లోకి వెళితే కుమ్మరిగూడ పరిసర పార్క్ ప్రాంతంలో ఆడుకుంటూ తప్పిపోయి గూడూరు గ్రామ శివారులో దారి తప్పిన ఇద్దరు చిన్నారులు గమ్యస్థానం తెలియక ఆందోళనకు గురయ్యారు దీనిని గమనించిన గ్రామస్తులు వెంటనే వారిని ఆప్యాయంగా పలకరించి పిల్లల వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు అనంతరం సమీప ప్రాంతాల్లో పిల్లల తల్లిదండ్రులను గుర్తించారు గ్రామస్తుల సమన్వయంతో కొత్తూరు పెట్రోలియం పోలీసులు ఆధ్వర్యంలో చిన్నారులను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పజెప్పడంతో కథ సుఖాంతం అయింది కుటుంబ సభ్యులు గ్రామస్తుల సేవాభావాన్ని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారుఈ ఘటన గ్రామంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది చిన్నపిల్లలు ఎక్కడికైనా వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ అవసరమని స్థానికులు సూచించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్,శ్రీఅంజన్ వార్డు సభ్యులు అరవింద్ గౌడ్,చిన్నపిల్లల తండ్రి రాజు, కారబర్ రాజు,మొఈలి సాబ్,పాషా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**మాజీ ఎంపీ నామ -అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సాగిన కేసీఆర్ పదేళ్ల పాలన**

**: మాజీ ఎంపీ నామ**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కట్టుబడి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధిలో అంబేద్కర్ స్ఫూర్తి కీలకమని పేర్కొంటూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నూతన సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం, అలాగే హైదరాబాద్‌లో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆచరణలో చూపించిందని చెప్పారు. రైతులకు రైతుబంధు, దళిత, బీసీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు వివరించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా దళితబంధు వంటి విప్లవాత్మక పథకాన్ని ప్రవేశపెట్టి దళిత వర్గాల ఆర్థిక పురోగతికి దోహదపడిందని తెలియజేశారు. అలాగే తెలంగాణలో బీఆర్ఎస్ హాయంలోనే అత్యధిక సంఖ్యలో గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటు చేసి, దళిత బహుజన పిల్లలకు ఉచిత విద్యను అందించి, వారిని జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్‌సభలో తన వంతు కృషి చేసినట్లు నామ నాగేశ్వరరావు వెల్లడించారు.

# సమానత్వానికి చిరస్మరణీయ చిహ్నం

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు**



**నారాయణఖేడ్, ఏప్రిల్ 13:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన జీవితం, పోరాటాలు మరోసారి స్మరించుకున్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని రత్నగిరి జిల్లాలోని అంబేవాడ గ్రామంలో 1891 ఏప్రిల్ 14న రాంజీ సక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ సంతానంగా జన్మించిన అంబేద్కర్, చిన్ననాటి నుంచే విద్యపై ప్రత్యేక ఆసక్తి చూపారు.ముంబైలోని ఎల్ ఫిన్స్టోన్ హైస్కూల్‌లో విద్యనభ్యసించి మెట్రిక్ పూర్తి చేసిన ఆయన, బరోడా మహారాజు శాజీరావు గాయకవాడ్ ఇచ్చిన విద్యార్థి వేతనంతో ఉన్నత విద్యను అభ్యసించారు. 1913లో అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరి ఉన్నత చదువులు పూర్తి చేశారు.స్వదేశానికి తిరిగి వచ్చిన అనంతరం సమాజంలో ఉన్న అసమానతలపై అంబేద్కర్ గళమెత్తారు. 1927లో మహారాష్ట్రలో జరిగిన మహాద్ సత్యాగ్రహంలో వేలాది దళితులతో కలిసి చెరువులోని నీటిని స్వీకరించడం ద్వారా సామాజిక వివక్షకు గట్టి సమాధానం చెప్పారు. అదే ఏడాది "బహిష్కృత భారత్" అనే పత్రికను ప్రారంభించి, తన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.1932లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన కమ్యూనల్ అవార్డు నేపథ్యంలో మహాత్మా గాంధీతో జరిగిన సంఘటనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అంబేద్కర్ మాత్రం అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగించారు.స్వతంత్ర భారతదేశంలో న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, 1951లో తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో బౌద్ధ మతాన్ని స్వీకరించడం ద్వారా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు."ది ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపీ", "ది బుద్ధ అండ్ హిస్ ధమ్మ" వంటి పుస్తకాల ద్వారా తన ఆలోచనలను ప్రపంచానికి పరిచయం చేశారు. మహా మేధావి, సంఘ సంస్కర్త, న్యాయ శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న కన్నుమూశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని పలువురు పేర్కొన్నారు.

# ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యం

**రోడ్డు భద్రతపై అప్రమత్తత అవసరం**




**కొత్తగూడెం :ఏప్రిల్ 13 (మీడియా టుడే)**
రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం 25 డివిజన్లో ట్రాఫిక్ సేఫ్టీ పై అవగాహన మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది ,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కొత్తగూడెం వన్ టౌన్ సిఐ కరుణాకర్ , 25వ డివిజన్ కార్పొరేటర్ కనుకుంట్ల శీను , మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు, సీఐ కరుణాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. శిరస్త్రాణం (హెల్మెట్), సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. కార్పొరేటర్ కనుకుంట్ల శీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని అలాగే ఐఎస్ఐ ధృవీకరించిన హెల్మెట్ (శిరస్త్రాణం)లను మాత్రమే ఉపయోగించాలని, తద్వారా ప్రమాదాల సమయంలో తలకు పటిష్ట రక్షణ కల్పించి, ప్రాణ నష్టం తగ్గించవచ్చని వివరించారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

# శాలి గౌరారం మండలంలో భూ ఆక్రమణలు,బ్రోకరేజ్ సెటిల్మెంట్లు,ఆర్థిక మోసాలు

**శాలి గౌరారం మండలం - తుంగతుర్తి నియోజకవర్గం**





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 13:**
శాలి గౌరారం మండలంలో కొనసాగుతున్న వివాదాస్పద వ్యవహారాలు మరింత ముదురుతున్నాయి. ఇప్పటికే మండలంలో భూ ఆక్రమణలు, బ్రోకరేజ్ సెటిల్మెంట్లు, ఆర్థిక మోసాలు, డెత్ సర్టిఫికెట్ల అక్రమాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బాధితులు న్యాయం కోసం పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు.ఈ క్రమంలోనే బండమీది గూడెం గ్రామానికి చెందిన బాధితులు కళ్ళెం పరమేష్ దంపతులు తమ సమస్యకు పరిష్కారం కోరుతూ ఈరోజు భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని హైదరాబాద్ పెద్ద అంబర్‌పేట్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు.తమపై జరిగిన అన్యాయాలను, ఏండ్లుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను, ఒక జిల్లా కాంగ్రెస్ నాయకుడి పేరుతో జరుగుతున్న అక్రమాలను వారు ఎంపీకి వివరంగా వినిపించినట్లు సమాచారం. సమస్యలను పరిష్కరించకుండా తిరుగుతూనే ఉన్నారని, తమను ఆర్థికంగా, మానసికంగా నలిగేలా చేశారని పరమేష్ దంపతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునే దిశగా ముందుకు వస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.ఇప్పటికే ఈ వ్యవహారం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, బాధితులు వరుసగా ప్రజాప్రతినిధులను ఆశ్రయించడం పరిస్థితి ఎంత తీవ్రమైందో స్పష్టంగా చూపుతోంది.

# ప్రజావాణి అర్జీలకు వెంటనే పరిష్కారం

**- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి**

**విజయేందర్ రెడ్డి- 181 దరఖాస్తులు స్వీకరణ**

**ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి**



**మీడియా టుడే ప్రతినిధి, మేడ్చల్ జిల్లా(ఏప్రిల్, 13):**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కాంతమ్మతో కలిసి మొత్తం 181 దరఖాస్తులు స్వీకరించారు.అర్జీల పరిశీలనలో జాప్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తిరస్కరణకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పినపాకలో బెల్ట్ మాఫియా దందా

**ఎక్సైజ్ అండ దండలతో బహిరంగంగా నడుస్తున్న బెల్ట్ షాపులు**

**అధికారుల మౌనం... అక్రమాలకు అండగా మారిందా - ఈ దందాకు ఎక్సైజ్ అధికారుల అండ పుష్కలం**

**ఉన్నతాధికారులు దృష్టి సారిస్తేనే అక్రమాలకు అడ్డుకట్ట పడే అవకాశం**




**పినపాక నియోజకవర్గం ప్రతినిధి ,ఏప్రిల్13(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో అక్రమ మద్యం బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.గ్రామాల్లో బహిరంగంగానే అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ, వాటిని అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేకపోవడం,బెల్ట్ షాపులు రోజురోజుకూ విస్తరిస్తూ యువతను మద్యం బానిసలుగా మార్చుతున్నాయి.పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితి క్షీణించి, గృహహింస, అప్పుల భారంతో కుటుంబాలు దెబ్బతింటున్నాయి. అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం ప్రజల్లో ఆగ్రహాన్ని మరింత పెంచుతోంది .ఇకనైనా అధికారులు మౌనం వీడి వెంటనే స్పందించి అక్రమ మద్యం దందాను పూర్తిగా అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే గ్రామాల వారీగా పెద్ద ఎత్తున ఆందోళనలు, చేపడతామని హెచ్చరిస్తున్నారు ప్రజలు.

**ఎమ్మార్పీకి ఎలాంటి విలువ లేదు... దోపిడీకి కొత్త రేట్లు!**
పినపాక మండలంలో మద్యం విక్రయాలు పూర్తిగా నియంత్రణ తప్పి, ఎమ్మార్పీ ధరలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయి.నిర్వాహకులు తమకు నచ్చిన విధంగా ధరలు నిర్ణయిస్తూ, వినియోగదారులపై బహిరంగంగా భారం మోపుతున్నారు. క్వార్టర్‌పై అదనంగా రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.80 వరకు వసూలు చేస్తూ "ఇదే రేటు" అంటూ బలవంతం చేస్తున్నారని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు అడిగితే సరుకు ఇవ్వకుండా తిరస్కరించడం, వాదిస్తే బెదిరింపులకు దిగడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సమాచారం. ఇది వ్యాపారం కాదు... పక్కా దోపిడీ అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**బ్రాండ్లు లేవంటూ డ్రామా... వెనుక దాగి ఉన్న రహస్య విక్రయ కేంద్రాలు!**
షాపుల్లో "బ్రాండ్లు లేవు" అనే నాటకం ఆడి, వినియోగదారులను వెనుక ఉన్న రహస్య కేంద్రాలకు మళ్లించడం సిండికేట్ కొత్త ఎత్తుగడగా మారింది. ముందుభాగంలో కొరత చూపిస్తూ, వెనుక భాగంలో మాత్రం అదే బ్రాండ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఒక షాపు వెనుక భాగాన్ని పూర్తిగా అక్రమ విక్రయ కేంద్రంగా మార్చి, అక్కడే అసలు వ్యాపారం సాగుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు.ఈ విధంగా కృత్రిమ కొరత సృష్టించి, వినియోగదారులను బలవంతంగా అధిక ధరలు చెల్లించేలా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. "బ్రాండ్ కావాలంటే వెనక్కి వెళ్లాలి" అనే పరిస్థితి సృష్టించడం వారికే చెల్లింది.దీనిపై మద్యం ప్రియులు ఆగ్రహం ఉక్తం చేస్తున్నారు.

**ఎక్సైజ్ అధికారులు ఎక్కడ...? కళ్లుమూసుకున్న ఎక్సైజ్ శాఖ?**
ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా, ఎక్సైజ్ శాఖ స్పందించకపోవడం పెద్ద ప్రశ్నగా మారింది.క్షేత్రస్థాయిలో తనిఖీలు లేకపోవడం, ఫిర్యాదులు ఉన్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అధికారులు కార్యాలయాలకే పరిమితమైన వ్యవస్థ వల్లే సిండికేట్ దందా రెచ్చిపోతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ అక్రమాలపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేస్తున్నారు.ఎక్సైజ్ అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## ఖమ్మం వన్ టౌన్ పోలీస్‌ల వినూత్న కార్యక్రమం

### హెల్మెట్, సీటు బెల్ట్ ధరించిన వారికి పూలతో స్వాగతం




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : రోడ్డు భద్రతను, ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా ప్రజలను ప్రోత్సహించడానికి నగరంలో హెల్మెట్, సీటుబెల్ట్ ధరించిన వాహనదారులను అభినందిస్తూ సోమవారం ఖమ్మం వన్ టౌన్ పోలీసులు పూలతో స్వాగతం పలికారు. ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలను ఆలోచింపజేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, మరణాల రేటును తగ్గించేందుకు రోడ్డు భద్రతనియమాలు పాటించేలా ప్రజలను సమాయత్వం చేసేందుకు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించిన వారిని అభినందించడం, తద్వారా ఇతరులను కూడా ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు.ప్రాణ రక్షణ ముఖ్యం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళుతూ, హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి పోలీసులు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలన్నారు. పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-నేడు (మంగళవారం) ఉదయం 9-00 గంటలకు అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ**

**-ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జయంతి సభ కార్యక్రమం.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు (మంగళవారం) ఉదయం 9-00 గంటలకు ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ, ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించు జయంతి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 13:**

ట్రాఫిక్ నిబంధనలను విధిగా అందరు పాటించాలని ఎస్సై సుధీర్ రావు అన్నారు. ?రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా అవగాహన సదస్సును నిర్వహించారు. పెరుగుతున్న రహదారి ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, వేగాన్ని నియంత్రించుకోవాలని... రహదారి నిబంధనలు పాటిద్దాం- సురక్షితంగా గమ్యాన్ని చేరుకుందామని ఎస్సై సుధీర్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీంధర్, కమీషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్ల్ తోపారపు ప్రశాంతి, కూనారపు మానస, వేముల మౌనిక, బత్తిని మహేశ్వరి, భూక్య రాకేష్ నాయక్, పల్లికొండ గంగాధర్, ఆర్ఐ దేవదాస్, నాయకులు బత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**భూపతిపూర్ గ్రామంలో**

మండలంలోని భూపతిపూర్ గ్రామంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్సై సుధీర్ రావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై అవగాహన కల్పించి....రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, గుంతలను పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, ఉపసర్పంచ్ సంజీవ చారి, ఆర్ఐ పద్మయ్య, వార్డు సభ్యులు, అధికారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని స్మరిసూ

## జిల్లా వ్యాప్తంగా జార్జిరెడ్డి పిడిఎస్‌యు నివాళులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఇండియన్ ఐన్స్టీన్, హైదరాబాద్ చేగువేరా జార్జిరెడ్డి అమరత్వాన్ని, ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నీ స్మరిస్తూ - జార్జిరెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో, నియోజకవర్గ కేంద్రాలలో, హాస్టల్లో నివాళులర్పించడం జరిగింది.ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి నీ, ఇండియన్ లెజెండరీ లీడర్, యువ మేధావి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, అమరుడు జార్జిరెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా ఆయన అమరత్వాన్ని స్మరిస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్మరిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా ఏప్రిల్ 10 నుండి 15 వరకు - జార్జిరెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో, నియోజకవర్గ కేంద్రాలలో, హాస్టల్లో నివాళులర్పించడం జరిగింది 13-04-26 ఖమ్మం జిల్లా కేంద్రం లో ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కేంద్రంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ సుమంత్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ ఎం ఎస్ , ఖమ్మం జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామలలు మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల హక్కుల కోసం జార్జిరెడ్డి చేసిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. నేటి క్యాంపస్‌లో కనిపిస్తున్న ప్రజాస్వామిక వాతావరణానికి ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలే ప్రధాన కారణమని తెలిపారు.గొప్ప విద్యార్థి నాయకుడిగా మాత్రమే కాకుండా, న్యూక్లియర్ ఫిజిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్‌గా, కిక్‌బాక్సింగ్‌లో ఛాంపియన్‌గా జార్జిరెడ్డి అసమాన ప్రతిభను చాటుకుని ఉస్మానియా యూనివర్సిటీకి విశ్వవ్యాప్త కీర్తిని తీసుకువచ్చారని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఒక కులానికో మతానికో ప్రాంతానికో నాయకుడుగా కాకుండా, సమస్త మానవ సమాజానికి, స్ఫూర్తిదాయకంగా, అందరికీ హక్కులు కల్పించినటువంటి గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు..జార్జిరెడ్డిని భౌతికంగా నిర్మూలిస్తే ప్రగతిశీల ఉద్యమం అస్తమిస్తుందని భావించిన ఆధిపత్య వర్గాల కుట్రలకు విరుద్ధంగా, ఆయన మరణం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసిందని అన్నారు. నాడు జార్జిరెడ్డి ప్రారంభించిన ప్రగతిశీల ఉద్యమంలో నేడు లక్షలాది మంది యువత, విద్యార్థులు జార్జిరెడ్డి స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన లక్ష్యంగా ప్రగతిశీల ఉద్యమ బాటలో ముందుకు సాగుతున్నారని తెలిపారు.జార్జిరెడ్డి చూపిన పోరాట మార్గంలో నడుస్తూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, విద్యార్థి హక్కుల సాధన కోసం విద్యార్థి, యువత ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు నర్మదా, మన్విత, కృష్ణవేణి, జమల్, విష్ణు, గణేష్ ప్రవళిక ప్రణవ్, ఉపేందర్, మధురి, ప్రశాంత్ తదితరులు నాయకత్వం వహించారు.

## అంగన్వాడీల్లో పోషకాహారంపై అవగాహన

### - తల్లులతో వంటల పోటీలు నిర్వహణ



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13, మీడియా టుడే.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం నంబర్--02లో పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ గొర్రె రాధమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులతో వంటల పోటీలు కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీ-స్కూల్ పిల్లలకు ప్రతిరోజు పాలు అందించే విధానాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. పోషకాహారంతో పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదిగి సమాజానికి మంచి పౌరులుగా మారుతారని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, తాగునీటి శుద్ధి వంటి అంశాలపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం రాష్ట్ర అంగన్వాడీ అధ్యక్షురాలు నల్ల భారతి మాట్లాడుతూ, గర్భధారణ నుంచి ఐదు సంవత్సరాల పిల్లల వరకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య అందిస్తున్నామని చెప్పారు. ప్రతి అంగన్వాడీ పరిధిలోని పిల్లలను కేంద్రాలకు తీసుకురావడంలో కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్‌ను ప్రజాప్రతినిధులు పరిశీలించగా, వంటల పోటీల్లో పాల్గొన్న తల్లులకు బహుమతులు ప్రదానం చేశారు. స్థానిక కౌన్సిలర్లు, అంగన్వాడీ సిబ్బంది, కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 25 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి: విజయేందర్ రెడ్డి**

**48 గంటల్లో చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలి**

**మీడియాటుడే మేడ్చల్ జిల్లా ప్రతినిధి , (ఏప్రిల్ 13):**




రబీ 2025--26 సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) డి. విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎల్. సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి నాగలింగా చారి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్ తదితరులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.జిల్లాలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 25 నుంచి ప్రారంభించాలని, అవసరమైన గన్నీలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా శుభ్రపరచి బాగా ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని అవగాహన కల్పించాలని సూచించారు.వరికోత సమయంలో నూర్పిడి యంత్రాల యజమానులతో సమన్వయం చేసుకుని ధాన్యం క్రమపద్ధతిలో కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు.ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యమవడం వల్ల రైతుల చెల్లింపులు ప్రభావితమవుతున్నందున ప్రతి ఎంట్రీను అదే రోజు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు నిరంతర సమీక్ష నిర్వహించాలని, ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## 'అరైవ్ అలైవ్'తో రోడ్డు భద్రతపై దృష్టి

### - నర్సంపేటలో అవగాహన కార్యక్రమం

**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 13, మీడియా టుడే.**



రోడ్డు ప్రమాదాల నివారణకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమం నర్సంపేట పట్టణంలో ప్రారంభమైంది. ఏప్రిల్ 18 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, ఎమ్మార్వో సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" కేవలం కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే ఉద్యమమని పేర్కొన్నారు. యువత అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు .అనంతరం పోలీస్, మున్సిపల్ సిబ్బంది రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.?? రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందనను పొందుతోంది.


# మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్

**- ప్రజాభిప్రాయ సేకరణకు స్పందనగా బాపట్ల కృష్ణమోహన్ లేఖ**

**మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్ పై అధికారిక అభ్యంతరాలు**

**శాస్త్రీయ పర్యావరణ నివేదికలు మరియు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కోసం డిమాండ్**




మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్‌పై అధికారిక అభ్యంతరాలు – శాస్త్రీయ పర్యావరణ నివేదికలు మరియు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కోసం డిమాండ్ Add label

krishna m 7:48 PM
to musirdc, bc...

From krishna mohan bapatla · prajasankalpam1@gmail.com
To musirdc@gmail.com
Bcc team@letindiabreathe.org
Date Apr 13, 2026, 7:48 PM
View security details

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 13:**

గౌరవ నీయులైన మంత్రులమూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (MRDCL) యాజమాన్యానికి, అయ్యా/అమ్మ,ప్రభుత్వం ఏప్రిల్ 15, 2026 వరకు గడువు ఇచ్చిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్ ప్రజాభిప్రాయ సేకరణకు స్పందనగా ఈ లేఖను రాస్తున్నాను. మూసీ నది ప్రక్షాళన మరియు పునరుజ్జీవనం అవసరమని మేము గుర్తిస్తున్నప్పటికీ, ప్రస్తుతం ఈమెయిల్ ద్వారా అభిప్రాయాలను సేకరించే విధానం అసంపూర్ణంగా ఉందని మరియు దీనికి ఎటువంటి శాస్త్రీయ ఆధారం లేదని మేము భావిస్తున్నాము.వేల కోట్ల రూపాయల విదేశీ రుణాలు, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) మరియు వేల కుటుంబాల స్థానభ్రంశంతో ముడిపడి ఉన్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై కేవలం ఈమెయిల్ అభిప్రాయాలతో ముందుకు వెళ్లడం సరైన పద్ధతి కాదు. ఈ సందర్భంగా ఈ క్రింది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను:1. EIA నివేదికను బహిర్గతం చేయాలి:ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి నవంబర్ 2025లోనే 'టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్' (ToR) మంజూరయ్యాయని మాకు తెలిసింది. అంటే, దీనిపై పర్యావరణ ప్రభావ అంచనా (EIA) అధ్యయనం జరగాల్సి ఉంది. ప్రాజెక్ట్ వల్ల కలిగే పర్యావరణ మరియు జీవనోపాధి నష్టాల గురించి పూర్తి స్థాయి శాస్త్రీయ నివేదిక (EIA Report), మ్యాపులు మరియు హైడ్రోలాజికల్ డేటాను ప్రజల ముందు ఉంచకుండా అభిప్రాయాలు కోరడం ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది.2. చట్టబద్ధమైన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ (Public Hearing) :ప్రస్తుతం జరుగుతున్న ఈమెయిల్ ప్రక్రియ చట్టబద్ధమైన 'పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ'కు ప్రత్యామ్నాయం కాజాలదు. ప్రభుత్వం అధికారికంగా బాధితుల మరియు నిపుణుల సమక్షంలో బహిరంగ విచారణ నిర్వహించి, ప్రాజెక్ట్ వల్ల కలిగే లాభనష్టాలను వివరించాలి. అప్పుడే ప్రజలు ఇచ్చే అభిప్రాయాలకు ఒక విలువ ఉంటుంది.3. సుందరీకరణ కంటే నది ఆరోగ్యం ముఖ్యం: కేవలం పర్యాటకం మరియు ఆదాయం కోసం చేసే "సుందరీకరణ" (Beautification) కంటే నదిని కాలుష్య రహితంగా మార్చడానికే ప్రాధాన్యత ఇవ్వాలి. 2019 నాటి CSIR-NEERI కార్యాచరణ ప్రణాళికలో సూచించిన 21 కొత్త మురుగునీటి శుద్ధి ప్లాంట్లను (STPs) వెంటనే నిర్మించి, మూసీలోకి మురుగునీరు చేరకుండా చూడటమే అసలైన పునరుజ్జీవనం.4. ప్రజలే అసలైన భాగస్వాములు: మూసీ పరీవాహక ప్రాంతంలో నివసించే ప్రజలు ఈ ప్రాజెక్ట్‌లో ప్రధాన భాగస్వాములు. వారిని "అక్రమ కట్టడాలు"గా చూడకుండా, వారి అవసరాలను మరియు హక్కులను గౌరవించే విధంగా ముఖాముఖి సంప్రదింపులు జరపాలి. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కంటే సామాన్య ప్రజల జీవనోపాధికే పెద్దపీట వేయాలి.ముగింపు మరియు విన్నపం :ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే:? వెంటనే పూర్తి స్థాయి EIA నివేదికను మరియు ప్రాజెక్ట్ మాస్టర్ ప్లాన్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.? ఈ అశాస్త్రీయ ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేసి, ప్రభావిత ప్రాంతాల్లో అధికారికంగా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ (Public Hearings) నిర్వహించాలి.మూసీనది సుందరీకరణ/కాంక్రీటీకరణ (Concretization) ప్రాజెక్ట్‌ను తిరస్కరిస్తూ, కేవలం నది ప్రక్షాళన మరియు పర్యావరణ పునరుద్ధరణ (Ecological Restoration) ప్రక్రియను మాత్రమే ఆమోదించాలని కోరుతున్నాను.సమాచారం లేకుండా తీసుకునే అభిప్రాయాలు ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధం. కావున పైన పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టబద్ధంగా ముందుకు వెళ్లాలని ఆశిస్తున్నాను.

భవదీయులు,
బాపట్ల కృష్ణమోహన్,
సామజిక కార్యకర్త,
మానవ హక్కుల బాద్యులు,
జర్నలిస్ట్

# ఆందోళన కరంగా వ్యవసాయ మార్కెట్ పనులు

**భవిష్యత్ లో మిర్చి పంట భారీగా వస్తే రవాణాకు ఇబ్బందులు తలెత్తే అవకాశం**

**అభివృద్ధి పనుల్లో జాప్యంతో ఇబ్బందులు పడుతున్న రైతులు**

**ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ**

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులు ఆందోళన కరంగా సాగుతున్నాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ ఆరోపించారు. సోమవారం ఖమ్మం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ త్రీ టౌన్ ప్రాంత ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. రూ.150కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయిలో మోడల్ మిర్చి మార్కెట్గా తీర్చిదిద్దుతున్నామంటూ చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలిస్తే ముందస్తు ప్రణాళిక లేమితో పూర్తి వాస్తు దోషంగా జరుగుతున్నట్లుగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణం చేపట్టే మార్కెట్ విషయంలో ముందుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, రైతు సంఘాలతో సమావేశాన్ని నిర్వహించి సలహాలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. మార్కెట్ లోపలి ప్రాంగణాన్ని పెంచుతూ చుట్టూ ఉన్న రోడ్లన్నింటినీ తగ్గించడం వల్ల భవిష్యత్తుల్లో రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులను తెచ్చి పెడుతుందన్నారు. మార్కెట్ చుట్టూ ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్లను కుంచించి 25అడుగులు ఉండేలా చేయడం అభివృద్ధి ఎలా అవుతుందో పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం నగరంలోని రోడ్లన్నింటినీ వెడల్పు చేస్తుంటే అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి జరిగే మార్కెట్ చుట్టు ఉన్న రోడ్లను తగ్గించడం సరైనది కాదన్నారు. భవిష్యత్తులో మార్కెట్కు పెద్ద మొత్తంగా మిర్చి తరలివస్తే మార్కెట్లోకి వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకాక గ్రెయిన్ మార్కెట్ ప్రధాన గేటు నుంచి లోపలి కి వెళ్లే రోడ్డును తొలగించి భారీ షెడ్లను నిర్మించడం పూర్తి వాస్తుదోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. భారీ వాహనాలు మార్కెట్ లోపలికి వెళ్లే పరిస్థితి లేకుండా ప్రస్తుత మార్కెట్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. త్రీటౌన్ ప్రాంతానికి గుండెకాయ లాంటి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిని ప్రణాళిక



లేమితో చేపట్టి రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేయడం బాధాకరమన్నారు. సంక్రాంతి నాటికే మోడల్ మార్కెట్ పనులు పూర్తి చేసి రైతులకు అప్పగిస్తామని చెప్పిన అధికారులు.. ఆ దిశగా పనులు ముగించకపోవడం మార్కెట్ లో పనులు జరిగే తీరు ను తెలియ జెస్తుందన్నారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్లో లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందని.. మోడల్ మార్కెట్ పనులు పూర్తయ్యే నాటికి అంతర్జాతీయ స్థాయి మార్కెట్కు తగినట్లుగా ఉద్యోగుల నియామకం చేపట్టాలని కోరారు.అంతేకాక అంతర్జాతీయ మిర్చి హబ్ గా తయ్యారయ్యే మార్కెట్ కు అనుగుణంగా రైతులకు అవసరమైన సౌకర్యాలను సైతం సమకూర్చాలన్నారు. ప్రభుత్వమే కోల్డ్ స్టోరేజీ, గోదాముల నిర్మాణం చేపట్టి రైతులు ఉచితంగా పంటలను దాచుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన షెడ్లఆనవాళ్లు లేకుండా చేసిన అధికారులు, వాటికి వేలం వేసిన దాఖలాలు లేవని అన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పసుమర్తి రామ్మోహన్రావు బిఆర్ఎస్ నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర ఏప్రిల్ 13**

కీసర మండలంలోని చీర్యాల గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి అష్టాదశ 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అశేష భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ, అగ్ని ప్రతిష్టతో శ్రీ సుదర్శన నారసింహ హోమం, వేద పండితుల మంత్రోచ్ఛరణ తో ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ లు స్వామివారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేదపండితుల తో కలిసి పూర్ణకుంభంతో ఎమ్మెల్యేలకు స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ధర్మకర్తలు మాట్లాడుతూ మంగళ, బుధ వారాలలో రెండు రోజులపాటు ఈ బ్రహ్మోత్సవాలు ఉంటాయని వారు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు, వైద్య సేవలు నిరంతరం నిర్వహిస్తామని వారు తెలిపారు.

# తాగు నీటి సరఫరాలో ఇంజనీరు అధికారులు నిర్లక్ష్యం వీడి అప్రమత్తంగా ఉండాలి

**-కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే ఏప్రిల్ 13,**


నగరంలో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం మానేరు డ్యామ్ సమీపంలోని వాటర్ ఫిల్టర్ బెడ్ , ల్యాబ్ ను తనిఖీ చేశారు. నీటి నాణ్యత ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పైపులైను లీకేజీలు అరికట్టాలని , లో -ప్రెషర్ సమస్యను గుర్తించి వెనువెంటనే పరిష్కరించి ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. "అమృత్ "పనులను వేగవంతంగా పూర్తి చేయాలని , అలాగే విలీన గ్రామాలకు సైతం నగరంతో సమానంగా నీటి సరఫరా అందిస్తామని నగర మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి కథలు, కవితలకు ఆహ్వానం

**- 8వ వార్షికోత్సవ సభలో విజేతలకు నగదు బహుమతులు ఇస్తాం**

**- వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద.**

**మీడియా టుడే ఖమ్మంప్రతినిధి :**



వురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా 2026 సంవత్సరానికి గాను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించనున్న కథలు, కవితల పోటీలకు రచనలు ఆహ్వానిస్తున్నట్లువురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో ప్రథమ బహుమతి 5 వేలు, ద్వితీయ బహుమతి 4 వేలు, తృతీయ బహుమతి 3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నామని, ఒక్కో బహుమతికి వెయ్యి రూపాయల చొప్పున ఇస్తామని తెలిపారు. కథ చేతిరాతలో 5 పేజీలు, డిటిపి చేసి పంపిస్తే 3 పేజీలకు మించరాదని సూచించారు. ఏదైనా సామాజికాంశం మీద కథ ఉండాలని, హామీ పత్రం విడిగా రాసి జత చేయాలని సూచించారు.వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో ప్రథమ బహుమతి 4 వేలు, ద్వితీయ బహుమతి 3 వేలు, తృతీయ బహుమతి 2వేలతో పాటు కన్సోలేషన్ బహుమతులను రెండింటికి వెయ్యి రూపాయల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. కవిత 25 లైన్లకు మించరాదని, ఏదైనా సామాజికాంశం మీద కవిత రాయాలని, హామీ పత్రం విడిగా జత చేసి పంపించలని సూచించారు. వీటితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వారిని ఎంపిక చేసి 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేయనున్నట్లు తెలిపారు. అక్షరాలతోవ సాహిత్య సంస్థ సహకారంతో జరిగే వురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ సభలో విజేతలకు బహమతులు, పురస్కారాలు అందచేయనున్నట్లు తెలిపారు. కథలు, కవితలను మే 15, 2026 తేదీ నాటికి భోగోజు ఉపేందర్‌రావు, ఇంటి నెం.11-10-694/5, బురహాన్‌పురం, ఖమ్మం అనే చిరునామాకు పంపించాలని కోరారు. పూర్తి వివరాలకు 9441815722 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన.జెడి లింగారెడ్డి



**మీడియా టుడే న్యూస్ మానకొండూరు ఏప్రిల్ 13.**

మానకొండూరు మండలం లలితాపూర్ గ్రామంలో, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్, కరీంనగర్, పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ లింగారెడ్డి , గ్రామ సర్పంచ్ పుల్లూరి శారద శ్రీనివాస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జేడీ లింగారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో పశువుల ఆరోగ్యానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎదలో రాకుండా ఉన్న పశువులకి ఇంటివద్ద చిట్కాలతో ఎలా తగ్గించుకోవాలో వివరించారు. పాడిపశువులతో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రైతులు ఎలాంటి పద్ధతులని అనుసరించాలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ పశువైద్యాధికారి డాక్టర్ సుస్మిత , పచ్చునూర్ పశువైద్యాధికారి డాక్టర్ అరవింద్ రెడ్డి ,డాక్టర్ రాధిక మరియు మమత, కుమార్, పాలిటెక్నిక్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు. ఈ పశు వైద్య శిబిరంలో 35 పశువులకి గర్భకోష చికిత్సలు, 50 పశువులకి నట్టలు నివారణ మరియు సాధారణ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థినిల ప్రతిభ

**ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు మైనారిటీ నాయకుల ఘన సన్మానం**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 13**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకుల కళాశాలలలో ఉచిత భోజనంతో పాటు వసతి కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుంది.ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కల్వకుర్తి మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థినిలు రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో హరిణి 976, అఖిల 973,పూజా 970 మార్కులు సాధించారు.బైపీసీ ద్వితీయ సంవత్సరంలో సమీరా 991,యాస్మిన్ 986,రాణి 983,సలోమి 974, భవ్య 966 మార్కులు సాధించారు.ఎంపీసీ ప్రథమ సంవత్సరం ప్రణవి 466, నసీహ 462,రుబీనా 461 మార్కులు సాధించారు. బైపీసీ ప్రథమ సంవత్సరం సలేహ 436,సిమా 434, రుమీష 433 మార్కులు సాధించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మొహమ్మద్ సోఫీ సోమవారం మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,లు హాజరై విద్యార్థినులకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థినిలు రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల ద్వారా నిరుపేద కుటుంబాల బిడ్డలకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఈ అవకాశాలను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ,అధ్యాపకులతో పాటు ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు ఎండి జహీర్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ముక్తాధర్, అఖిల్,రహీం ,విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో జోరుగా అక్రమ నిర్మాణాలు

**-సికింద్రాబాద్ జోన్ డీసీపీకి దళిత చైతన్య సంఘం పిర్యాదు - ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు**

**ఆర్థిక బలంతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న బిల్డర్లు - బిల్డర్లు తీసుకున్న అనుమతులు ఎంత.? నిర్మాణాలు ఎంత.? వాస్తవాలు బహిర్గతం చేయాలి**

**ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొడుతున్న బిల్డర్లపై చర్యలేవి.- ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన బెదిరింపులకు దిగుతున్న బిల్డర్లు**

**బిల్డర్లు చేసే అక్రమ నిర్మాణాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయించాలి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 13:**

సికింద్రాబాద్: మున్సిపల్ చట్టాలను ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న బిల్డర్లపై(భవన నిర్మాణదారులపై)కట్టిన చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితమూర్తికి దళిత చైతన్య సంఘం కోరింది.ఈ మేరకు దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ సోమవారం వారి బృందం మధుసూదన్,బాలకృష్ణలతో డీసీపీని కలిసి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు.సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అని పెట్టుకుని జిహెచ్ఎంసి నిబంధనలు అసలు పాటించకుండా ఇష్టానుసారంగా భవన నిర్మాణాలు చేస్తున్నారని, వీళ్లు చేసే నిర్మాణాలు అక్రమం అని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు ఎవరైనా ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు రాసిన వారిని బెదిరిస్తున్నారని డీసీపీకి వివరించారు. సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అనే వ్యక్తి ఆర్ట్స్ కాలేజ్ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్ కు ఆనుకుని భారీ అక్రమ నిర్మాణమును నిర్మించాడు. జిహెచ్ఎంసి నుండి జీ ప్లస్ టూ అనుమతి తీసుకుని జిహెచ్ఎంసి చట్టానికి వ్యతిరేకంగా భారీ సెల్లార్ తవ్వారు.అలాగే మూడు అంతస్తులు అక్రమంగా,అదనంగా నిర్మించాడు.ఈ అక్రమ భవనంపై స్థానికులు పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయగా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఆ భవనానికి నోటీసులు ఇచ్చి మూడు సార్లు సీజ్ కూడా చేశారు.అయిన ఆ నిర్మాణదారుడు అదేమీ లెక్క చేయకుండా నిర్మాణాన్ని పూర్తిచేసి ఫంక్షన్ హాల్ నిర్మించాడు. ఈ భవనం అక్రమ నిర్మాణం అని తాను జిహెచ్ఎంసి కమిషనర్ కు, సికింద్రాబాద్ జోన్, జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా సదరు నిర్మారుడు ఆ విషయం తెలుసుకుని ఇతరులతో తనకు ఫోన్ చేపించారు. నేను అతనికి లొంగక పోవడంతో చేసేదేమీ లేక తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో, సికింద్రాబాద్ జోన్ డిసిపి కి కూడా పిర్యాదు చేశారని ముప్పిడి తెలిపారు. ఇదే కాకుండా బిల్డర్స్ అసోసియేషన్ పేరుతో ఏర్పాటు చేసిన అసోసియేషన్ లో ఉన్న బిల్డర్లు అందరూ అక్రమ నిర్మాణాలు చేస్తూ ఎవరైనా ఫిర్యాదు చేసిన రిపోర్టర్లు పత్రికలలో కథనాలు రాసిన వాళ్లని బెదిరించడం, భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని వాళ్ల మాట వినకుంటే వాళ్లపై పగని పెంచుకొని అక్రమ కేసులు పెడుతున్నారని వివరించారు. బిల్డర్స్ అసోసియేషన్ లో ఉన్న సభ్యుల పూర్తి వివరాలు సేకరించి వాళ్లు తీసుకున్న అనుమతులు ప్రస్తుతం నిర్మాణాల పరిస్థితి పై పూర్తిగా ఎంక్వయిరీ చేసి తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిసిపిని కోరారు. వెంటనే స్పందించిన డిసిపి జిహెచ్ఎంసి అధికారుల నుండి భవన నిర్మాణ అనుమతుల నకలు తీసుకుని ప్రస్తుత వాటి నిర్మాణ పరిస్థితి తెలుసుకొని కావాలని తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తమకు హామీ ఇచ్చారని నవీన్ కుమార్ మాదిగ తెలిపారు.

# కామ్రేడ్ పోటు రంగారావు పై పెట్టిన కేసులను ఎత్తి వేయాలి




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు పై పెట్టిన దేశద్రోహం, ఉపా , ఆయుధాల సేకరణ లాంటి తప్పుడు కేసులను ఎత్తివేయాలని 2026 ఏప్రిల్ 13వ తేదీన సోమవారం వైరా బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సివై పుల్లయ్య మాట్లాడుతూ, కేంద్ర బిజెపి పాలకులు అయిన నరేంద్ర మోడీ,అమిత్ షాలు ప్రశ్నించే వారిపైన ప్రజా ఉద్యమకారుల పైన, తప్పుడు కేసులు పెట్టి, అణిచివేయుటకు కుట్రపూరితంగా చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. దేశంలో దుర్మార్గపు పాలనను అమలు చేస్తున్న, దేశ సంపదను, వనరులనుస్వదేశీ, విదేశీ సామ్రాజ్యవాద, బడా పెట్టుబడిదారీ వర్గాలకు అమ్ముకుంటున్న నరేంద్ర మోడీ,అమిత్ షాలు నిజమైన దేశద్రోహులని ఆయన విమర్శించారు. కామ్రేడ్ పోటు రంగారావు గారు తదితరులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయకుంటే ప్రజా ఉద్యమాల ద్వారా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తామని ఆయన తెలిపారు. ఏప్రిల్ 15న బుధవారం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో పెవిలిన గ్రౌండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు,పట్టణ నాయకులు పర్సాబద్రి,గొలుసు నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కామ్రేడ్ పోటు రంగారావు పై పెట్టిన కేసులను ఎత్తి వేయాలికామ్రేడ్ పోటు రంగారావు పై పెట్టిన కేసులను ఎత్తి వేయాలి

# మల్కాజిగిరి కార్పొరేషన్‌కు శాశ్వత భవనం నిర్మాణం

**రూ.98 కోట్లకు పరిపాలనా అనుమతి - ఉప్పల్ అభివృద్ధికి భారీ ఊతం**

**భాగ్యత్ లేఅవుట్ ఫేజ్-IIIలో ఆధునిక కార్యాలయ సముదాయం - పౌరసేవలు మరింత వేగవంతం - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, ఏప్రిల్ 13 (మీడియా టుడే ప్రతినిధి):**



ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక మైలురాయి చేరింది. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు శాశ్వత కార్యాలయ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 98 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేయడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఉప్పల్ భాగ్యత్ లేఅవుట్ ఫేజ్-×××లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆధునిక కార్యాలయ సముదాయం నిర్మించనున్నారు. భవనం పూర్తయిన తర్వాత పౌరసేవలు ఒకే చోట అందుబాటులోకి రావడంతో పాటు, సేవల వేగం, పారదర్శకత గణనీయంగా పెరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు.త్వరలో శంకుస్థాపన సమగ్ర సదుపాయాలతో నిర్మాణంఈ ప్రాజెక్ట్‌కు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని విభాగాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా సమగ్ర సదుపాయాలతో ఈ కార్యాలయాన్ని రూపుదిద్దనున్నట్లు తెలిపారు.పరిపాలన బలోపేతం ప్రజలకు మెరుగైన సేవలుఈ భవనం నిర్మాణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు వేగవంతమైన, సమర్థవ ంతమైన సేవలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.( పభుత్వానికి కృతజ్ఞతలు అభివృద్ధికి కట్టుబాటుఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని కొనియాడారు.ఇటీవల స్థలాన్ని స్వయంగా పరిశీలించినట్లు పేర్కొన్న ఆయన, పనులను వేగవంతంగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందంజలో నిలపడానికి మరిన్ని ప్రణాళికలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో న్యూఏరా కళాశాల విద్యార్థిని షగుప్తానాజ్ ఉత్తమ ప్రతిభ

**రాష్ట్ర స్థాయిలో 440 గాను 438 మార్కులతో ప్రథమ స్థానం**

**షగుప్తానాజ్ ను సన్మానించిన కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 13**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం ఫలితాల్లో ఊర్కొండపేట గ్రామానికి చెందిన న్యూఏరా కళాశాల విద్యార్థిని షగుప్తానాజ్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్,లు పట్టణంలో షగుప్తానాజ్ తోపాటు ఆమెను తండ్రి అబ్దుల్ సమీ ను శాలువాలతో ఘనంగా సన్మానించి భవిష్యత్తులో మరింత ఉన్నతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ కల్వకుర్తి మండల అధ్యక్షుడు మొహమ్మద్ జహీర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ సోఫీ,ముక్తాధర్,అఖిల్, రహీం,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 13:**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 123 మందికి వైద్యులు స్నేహ, గాయత్రిలు కంటి పరీక్షలు నిర్వహించి...సమస్య ఉన్న 21మందిని కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. వీరిని మంగళవారం ప్రతిమ ఆసుపత్రికి తరలించి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, మార్కెటింగ్ సిబ్బంది ప్రకాష్ రావు, శ్యామల, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, గ్రామీణ వైద్యులు జలంధర్, ప్రసాద్, వార్డు మెంబర్లు రాము, కొమురయ్య, శేఖర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొననున్న ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ ఏప్రిల్ 13 మీడియా టుడే**

మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవంలో భాగంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఆవిష్కరిస్తారని అంబేద్కర్ అభిమానులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 13:**



రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలో మహాత్మా జ్యోతి రావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జీవితంపై జడ్పీహెచ్ఎస్, ఎంపిపిఎస్ పాఠశాలల విద్యార్థులకు మూటపెల్లి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరంగెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**మర్కుక్ ఏప్రిల్ 13 (మీడియా టుడే)**



సిద్దిపేటపోలీస్ కమిషనర్ (ఖా) మార్కుక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా "వుద్యోగ మిత్ర" కార్యక్రమం లో భాగంగా సిద్ధిపేట జిల్లాకు సంబంధించిన వివిధ సంస్థల ఎ= ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగ అవకాశాల పెంపు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, సంస్థలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఇప్పటికే ఈ కార్యక్రమం ద్వారా 100 కి పైగా కంపెనీలు నమోదు చేసుకుని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చినట్లు తెలియజేశారు. ఉద్యోగ మిత్ర కార్యక్రమంలో బాగంగా జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 5000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నటు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఎ= ప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించి త్వరలో జరగబోయే జాబ్ మేలా లో యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ మరియు పరిశ్రమల మధ్య సమన్వయం పెంపొందడంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తమైంది.